


'రాజముద్ర' తెలుగు దినపత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించగలరు
సెల్ : 9182 474 575

www.rajamudranews.com

# అక్షర రాజముద్ర

ప్రతి అక్షరం - ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక

AKSHARA RAJAAMUDHRA
RNI No: TELTEL/2024/86684

**విలేకరులు కావలెను**

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.

సంప్రదించాల్సిన చిరునామా..

సెల్ : 9182 474 575

| మేడ్చల్-మల్కాజ్‌గిరి | మంగళవారం | 03.02.2026 | సంపుటి : 4 | సంచిక :2 | పేజీలు : 8 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| MEDCHAL-MALKAJGIRI | Tuesday | 03.02.2026 | volume : 4 | Issue : 2 | Pages : 8 | Cost : 2/- |



## అడ్డంగా సంపాదించి.. వేలకోట్లు
# కూడబెడితే ప్రశ్నించవద్దా

### నేరాలు చేస్తాం.. ప్రశ్నించవద్దంటే ఎలా?

**బిఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ సీఎం రేవంత్‌రెడ్డి**

**రావినారాయణరెడ్డి లాంటి నేతలు అరుదని కితాబు**

తెలంగాణలో పదవులన్నీ కేసీఆర్ కుటుంబం అనుభవించి, అక్రమంగా సంపాదించిందని సిఎం రేంవత్ రెడ్డి అన్నారు. వందల ఎకరాల ఫామ్‌హౌస్‌లు, వేల కోట్ల వ్యాపారాలు మీకెలా వచ్చాయి..? బీఆర్ఎస్ నేతలు చేయాల్సిన తప్పలన్నీ చేశారు. నేరాలు చేస్తాం.. ప్రశ్నించవద్దని మీరెలా అంటారు? అక్రమ మార్గాలు ఎంచుకున్నప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా విచారణ తప్పదని సీఎం స్పష్టం చేశారు. రావినారాయణ రెడ్డి స్మారక కార్యక్రమంలో సిఎం మాట్లాడారు.

- మిగతా 2 లో..



# బూటకపు హామీలు - మోసపూరిత వాగ్దానాలు

### గ్యారెంటీల పేరుతో ఓట్లు దండుకున్న కాంగ్రెస్

**ఛార్జ్‌షీట్ విడుదల చేసిన బిజెపి చీఫ్ రామచంద్రరావు**

గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ఓట్లు దండుకున్నదే కానీ ప్రజలకు చేసిందేమీ లేదని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు విమర్శించారు. ఈ మేరకు రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై రాంచందర్ రావు నిప్పలు చెరిగారు. సోమవారం హైదరాబాద్‌లోని హోటల్ పీపుల్స్ ప్లాజాలో 'బూటకపు హామీలు - మోసపూరిత వాగ్దానాలు' అంటూ కాంగ్రెస్ అరాచక, అవినీతి పాలనపై తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు ఛార్జ్‌షీట్ విడుదల చేశారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 2 : ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ బూటకపు హామీలు, మోసపూరిత వాగ్దానాలు, సేవ్ తెలంగాణ, ఓట్ బీజేపీ థీమ్‌తో ఈ ఛార్జ్ షీట్‌ను విడుదల చేశామన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వలేని పరిస్థితుల్లో

- మిగతా 2 లో..

# సిట్ చీఫ్ సజ్జనార్ వ్యాఖ్యలు సరికాదు

### చట్టవిరుద్ధ ఫోన్ ట్యాపింగ్ అని ఎలా ప్రకటిస్తారు?

**ఇది పోలీస్ మాన్యువల్‌కు వ్యతిరేకం అని తెలియదా?**

**మాజీ మంత్రి హరీశ్‌రావు సీరియస్**

చట్టవిరుద్ధ ఫోన్ ట్యాపింగ్ కేసులో కెసిఆర్ విచారణ ముగిసిందని నగర పోలీస్ కమిషనర్, సిట్ ఇన్‌ఛార్జ్ సజ్జనార్ చేసిన ప్రకటనపై మాజీ మంత్రి హరీశ్‌రావు సీరియస్ అయ్యారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం విచారణలోనే ఉన్నప్పుడే ఇల్లీగల్ అని ఎలా తేల్చేశారని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ ఇల్లీగల్ అవునా కాదా అనేది ఇండియన్ టెలిగ్రాఫ్ చట్టం నిర్ణయించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ వ్యాఖ్యలను కోర్టు ధిక్కరణ కింద పరిగణించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

02



# ట్యాపింగ్ చేయాల్సిన అవసరం మాకు లేదు

### మళ్లీ ఉద్యమం రోజులు గుర్తుకువస్తున్నాయి

**ఇప్పుడు రేవంత్ రెడ్డికి సమాచారం ఎలా వస్తుందో.. నాడు కేసీఆర్‌కు అలాగే వచ్చింది**

**ఫోన్ ట్యాపింగ్ కేసులో అబద్ధాలు ఒక్కటొక్కటి తేలిపోతున్నాయి**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



ఫోన్ ట్యాపింగ్ చేయాల్సిన అవసరం తమకు లేదని, ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమాచారం ఎలా వస్తుందో, నాడు కేసీఆర్ ప్రభుత్వానికి కూడా అలాగే వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ నిన్న రాష్ట్రంలోని అన్ని గ్రామాలు, పట్టణాలలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కదిలారని అన్నారు.


హైదరాబాద్, ఫిబ్రవరి 2 : ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే మళ్లీ ఉద్యమ రోజులు గుర్తుకువస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో పాలనా వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందని, మేడారం జాతర ఏర్పాట్లలో కూడా ప్రభుత్వం విఫలమైందని అన్నారు. దావోస్ ఒప్పందాల ద్వారా వచ్చిన పెట్టుబడులపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం

- మిగతా 2 లో..

# ప్రతి భారతీయుడి తలపై అప్పు

# ₹1.34 లక్షలు!

## భారీగా పెరిగిన తలసరి అప్పు!




**రూ. 17.2 లక్షల కోట్ల కొత్త రుణాలు**

**బడ్జెట్‌లో 17 శాతం అదనపు అప్పు**

**రూ. 214 లక్షల కోట్లకు మొత్తం భారం**

దేశ పౌరులపై అప్పుల భారం అంతకంతకూ పెరుగుతోంది. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న భారీ రుణాల ప్రభావం సామాన్యుడిపై స్పష్టంగా కనిపిస్తోంది. ప్రస్తుత గణాంకాల ప్రకారం దేశంలోని ప్రతి ఒక్కరిపై సగటున రూ. 1.34 లక్షల రుణ భారం ఉందని లెక్కలు చెబుతున్నాయి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్ అంచనాల ప్రకారం.. ప్రభుత్వం ఈ ఏడాది ఏకంగా రూ. 17.2 లక్షల కోట్ల మేర మార్కెట్ నుంచి అప్పు సేకరించనుంది.


02



03

## భారత్‌కు ట్రంప్ గుడ్‌న్యూస్

ప్రతీకార సుంకాలనూ 18 శాతానికి తగ్గిస్తున్నామని వెల్లడి




06

## పాక్ సైన్యంపై 'మహిళా ఫిదాయిన్ల' పంజా
## 200 మంది హతం?

బలూచ్ రెబల్స్ విధ్వంసకర దాడి

రంగంలోకి మహిళా ఆత్మాహుతి దళాలు

పాక్ చరిత్రలో కనీవినీ ఎరుగని దెబ్బ

18 మంది తిరుగుబాటుదారుల మృతి



### నేటి చికెన్ ధరలు

| | |
|---|---|
| పారం ధర లైవ్ బర్డ్ | 130 (కిలో) |
| రిటైల్ లైవ్ బర్డ్ | 157 (కిలో) |
| డ్రెస్డ్ స్కిన్‌తో | 228 (కిలో) |
| స్కిన్ లెస్ | 259 (కిలో) |

12 గుడ్ల రిటైల్ ధర ₹74



## ప్రభుత్వ నిర్ణయాలతో ప్రజల జీవితాల్లో మార్పు

**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**

హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఒక్కో ఇటుక పేర్చుకుంటూ సంక్షోభం నుంచి గట్టెక్కుతూ.. అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయం.. ప్రజల జీవితాలలో స్పష్టమైన మార్పునకు నాంది పలుకుతోందని చెప్పారు. వ్యవసాయం, విద్య, వైద్యం, గృహ

- మిగతా 2 లో..



## సర్పంచ్ ఎన్నిక కోసం
# కన్నకూతురు బలి

### ముగ్గురు సంతానం నిబంధనతో ఒకరిని చంపేసిన తండ్రి

**బాలిక హత్యను ఛేదించిన నిజామాబాద్ పోలీసులు**

నిజామాబాద్, ఫిబ్రవరి 2 : పంచాయితీ ఎన్నికల కోసం ఓ తండ్రి కన్నకూతురునే బలితీసుకున్నాడు. కంటికి రెప్పలా చూసుకోవాల్సిన కన్న తండ్రి తన స్వార్థం కోసం అభం శుభం తెలియని ఆరేళ్ల కూతురిని హత్య చేసిన సంఘటన కలకలం రేపుతోంది. ఈ సంఘటన

- మిగతా 2 లో..

## కులం కాదు..
# గుణం చూసి ఓటేయండి

**మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాం**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత**

హైదరాబాద్, ఫిబ్రవరి 2 : మున్సిపల్ ఎన్నికల్లో కులం కాదని.. గుణం చూసి ఓటేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. పైసలు కాదని.. పని చేసేవారికి ఓటు వేయాలని సూచించారు. మంచి అభ్యర్థులు ఏ పార్టీ నుంచి పోటీ చేసినా ఓటు వేయాలని కోరారు. తెలంగాణ జాగృతి

- మిగతా 2 లో..





# నేరాలు చేస్తాం.. ప్రశ్నించవద్దంటే ఎలా?

(మొదటిపేజీ తరువాయి)

కలిగిస్తే తిరుగుబాటు వస్తుంది. ప్రజల తిరుగుబాటు సాయుధ పోరాటంగా మారుతుందని ఆయన చాటి చెప్పారు. 60 ఏళ్లు వచ్చేసరికి రాజకీయ పదవీ విరమణ చేసిన గొప్ప నాయకుడు రావి నారాయణరెడ్డి. ప్రజల నుంచి తిరస్కారం పొందినా.. నేటి నేతలకు పదవీ వ్యామోహం పోవడం లేదు. రావి నారాయణ రెడ్డి నేషనల్ అవార్డు పొందడం ఎంతో గొప్పదిగా భావిస్తానని అవార్డు గ్రహీత జస్టిస్ సుదర్శన్ రెడ్డి అన్నారు. రావి నారాయణ రెడ్డి నిత్య చైతన్య స్ఫూర్తి అని కొనియాడారు. సొంత ఆస్తులను ప్రజలకు పంచిన మహానుభావుడని ప్రశంసించారు.

# ప్రభుత్వ నిర్ణయాలతో ప్రజల జీవితాల్లో మార్పు

(మొదటిపేజీ తరువాయి)

నిర్మాణం, సన్నబియ్యం, రేషన్ కార్డులు, ఉపాధి కల్పన ఇలా అన్ని రంగాల్లో ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలుపుతున్నాయన్నారు. సోమవారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో ఆధునీకరించిన సమాచార పౌరసంబంధాల శాఖ వెబ్‌సైట్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ మార్పులను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంలో ప్రజా సంబంధాల శాఖ పాత్ర అత్యంత కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానా న్ని విరివిగా వాడుకొని ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు వేగవంతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సమాచార శాఖ అధికారులకు మంత్రి సూచించారు.



# బుల్లెట్ ట్రైన్ హబ్‌గా హదరాబాద్

**బుల్లెట్ ట్రైన్ల కేటాయిపులపై మంత్రి అశ్వినీ వైష్ణవ్**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 :** బుల్లెట్ ట్రైన్‌కు హైదరాబాద్ మహా నగరం హబ్‌గా మారుతుందని రైల్వే, ఐటీ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు. బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన రైల్వే ప్రాజెక్టులతోపాటు నిధుల కేటాయింపులనువివరించారు. సోమవారం న్యూఢిల్లీలో మంత్రి అశ్వినీ వైష్ణవ్ విలేకర్లతో మాట్లాడుతూ.. తెలంగాణలో రైల్వే ప్రాజెక్టులకు రూ.5,454 కోట్ల నిధులు కేటాయించామని తెలిపారు. అలాగే మూడు బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులు ఇచ్చామని చెప్పారు. అవి.. హైదరాబాద్ - బెంగళూరు (రెండున్నర గంటల ప్రయాణం..) , హైదరాబాద్ - చెన్నై (2:55 గంటల ప్రయాణం..), హైదరాబాద్ - పుణె (1:45 గంటల ప్రయాణం..) అంటూ సోదాహరణగా వివరించారు. కేంద్ర బ్జడెట్‌ను ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం పార్లమెంట్‌కు సమర్పించారు. ఈ బడ్జెట్‌లో కేటాయింపును ఆయన వివరించారు. బుల్లెట్ ట్రైన్ కారిడార్‌లు అన్నీ ఎలివేటెడ్ కారిడార్‌గా నిర్మిస్తామన్నారు. అందుకు సంబంధించిన పనులను త్వరలో ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఇది సౌత్ ఇండియా డైమండ్ హై స్పీడ్ రైల్వే ప్రాజెక్ట్ అని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కంటే అధికంగా తెలంగాణ రాష్ట్రానికి రైల్వే ప్రాజెక్టులకు నిధులు కేటాయించామని ఈ సందర్భంగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. అయినా 2026-27 బడ్జెట్‌లో కేంద్రం మొండి చేయి చూపిందంటూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీలోని పలువురు అగ్రనేతలు ఆరోపిస్తున్నారు. అలాంటి వేళ రైల్వే శాఖ ద్వారా తెలంగాణకు జరిగిన బ్జడెట్ కేటాయింపులను ఆ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ సోదాహరణగా వివరించారు.

# ప్రభుత్వంతో కలసి పనిచేస్తే మంచిది

- రాజ్యసభలో బిజెపి ఎంపి సదానందన్ మాస్టర్
- తన కృత్రిమ కాళ్ల నిరసన ఘటనపై సభలో వెల్లడి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 :** ఏదైనా విషయంలో కేంద్రాన్ని గుడ్డిగా వ్యతిరేకించొద్దని భాజపా ఎంపీ సి.సదానందన్ మాస్టర్ ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేశారు. జాతీయ ప్రయోజనాల దృష్ట్యా కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా ఆయన రాజ్యసభలో ఈమేరకు తొలి ప్రసంగం చేశారు. ఈ క్రమంలోనే తన రెండు కృత్రిమ కాళ్లను తీసి టేబుల్‌పై పెట్టి.. విపక్షాలను నిలదీయడం చర్చనీయాంశమైంది. ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్న వారే.. 31 ఏళ్ల క్రితం కేరళలో నాపై దాడి చేశారు. ఇంటికి తిరిగి వెళ్తున్న సమయంలో.. కొంతమంది పథకం ప్రకారం రోడ్డుపై నన్ను వెనుక నుంచి పట్టుకుని, నా కాళ్లను నరికేశారని సదానందన్ మాస్టర్ రాజ్యసభకు వివరించారు. అయితే, కృత్రిమ కాళ్లను ప్రదర్శించడాన్ని సీపీఎం ఎంపీ జాన్ బ్రిటాస్ తప్పుపట్టారు. ఇది నిబంధనల ఉల్లంఘనేనని 'పాయింట్ ఆఫ్ ఆర్డర్' లేవనెత్తారు. ఈ క్రమంలోనే బ్రిటాస్‌కు సదానందన్ బదులిస్తూ.. ప్రజాస్వామ్యం అంటే ఏంటో దేశానికి, ప్రజలకు చూపించాలనుకుంటున్నాను. మీరు ఎప్పుడూ ప్రజాస్వామ్యం, సహనం, మానవత్వం గురించి మాట్లాడుతుంటారు. కానీ, మీ నిబద్ధత రాజకీయ హింసపై ఆధారపడి ఉంది. ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదని వ్యాఖ్యానించారు. అనంతరం ఆ కృత్రిమ కాళ్లను టేబుల్‌పై నుంచి తొలగించారు.

# సిట్ చీఫ్ సజ్జన్నార్ వ్యాఖ్యలు సరికాదు

(మొదటిపేజీ తరువాయి)

ఫోన్ ట్యాపింగ్ అంశంపై విచారణ కొనసాగుతున్న దశలోనే దీనిని అక్రమంగా పేర్కొనడం చట్ట విరుద్ధమని హరీశ్‌రావు తెలిపారు. కానీ ఈ తరహా వ్యాఖ్యలు సిట్ చీఫ్ సజ్జనార్ చేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తుందని విమర్శించారు. రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యంలో న్యాయస్థానం తుది తీర్పు ఇచ్చే వరకు ఏ ఆరోపణను కూడా నేరంగా పరిగణించకూడదన్నది స్థిరమైన న్యాయసూత్రమని ఆయన స్పష్టం చేశారు. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 21లో భాగమైన డాక్టరిన్ ఆఫ్ ప్రిజంప్షన్ ఆఫ్ ఇన్నెసెన్స్ చెబుతుందని తెలిపారు. దర్యాప్తు చేయడమే పోలీసుల బాధ్యత తప్ప.. తీర్పు చెప్పే అధికారం వారికి లేదని వ్యాఖ్యానించారు..ఫోన్ ట్యాపింగ్ చట్టబద్ధమా? కాదా అన్నది భారత టెలిగ్రాఫ్ చట్టంలోని సెక్షన్ 5(2), ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్ అలాగే పీయూసీఎల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఉందో లేదో న్యాయస్థానమే నిర్ణయించాల్సి ఉంటుందని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కానీ కేసీఆర్ సిట్ విచారణ పూర్తయ్యిందని చేసిన అధికారిక ప్రకటనలోనే అక్రమమం అని తేల్చడం సరికాదని అన్నారు. సిట్



చీఫ్ సజ్జనార్ వ్యాఖ్యలు దర్యాప్తు ఫలితంపై ముందస్తు అభిప్రాయంతో ఉన్నట్లు కనిపిస్తున్నాయని హరీశ్‌రావు తెలిపారు. ఇది ఆలిండియా సర్వీసెస్ (కండక్ట్) రూల్స్ 1968కు విరుద్ధమని అన్నారు. మాజీ సీఎం, ప్రతిపక్ష నాయకుడికి సంబంధించి రాజకీయంగా సున్నితమైన అంశంలో ఇలాంటి వ్యాఖ్యలు రావడం ద్వారా దర్యాప్తులో నిష్పక్షపాతత్వంపై అనుమానాలను కలిగిస్తున్నాయని తెలిపారు. విచారణకు ముందే తప్పు జరిగిందనే భావన కలిగించేలా చేసిన ప్రకటనలు ప్రజలకు న్యాయవ్యవస్థపై ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీస్తాయని అన్నారు. పోలీస్ కమ్యూనికేషన్లను రాజకీయ కథనాలను బలపరిచేందుకు ఉపయోగించరాదని స్పష్టం చేశారు. దర్యాప్తు సంస్థలు స్వతంత్రంగా, వృత్తిపరంగా చట్ట పరిధిలోకి లోబడే పనిచేయాలని హరీశ్‌రావు సూచించారు. పోలీసుల ప్రకటనల ద్వారా కాకుండా తీర్పులను కోర్టులు ఇవ్వాలని అన్నారు. రాజ్యాంగ పరిమితులను దర్యాప్తు సంస్థలు విస్మరిస్తే ప్రజాస్వామ్యం నిలవదని హెచ్చరించారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్‌ను సీట్ చీఫ్ ఎందుకు గుర్తించడం లేదని ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో హరీష్‌రావు ఒక పోస్టు పెట్టారు. పోలీసులకు దర్యాప్తు బాధ్యత మాత్రమే అప్పగించబడిందని, విచారణ దశలో ఏదైనా చర్యను చట్టవిరుద్ధమని ప్రకటించడానికి పోలీసులు న్యాయమూర్తులో లేదా న్యాయనిర్ణేతలో కాదని పేర్కొన్నారు.

# మళ్లీ ఉద్యమం రోజులు గుర్తుకువస్తున్నాయి

(మొదటిపేజీ తరువాయి)

విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో వారు చెబుతున్న అబద్ధాలు ఒక్కటొక్కటి తేలిపోతున్నాయని అన్నారు. మొదట వ్యాపారవేత్తలు, ఆ తర్వాత సినిమా తారల ఫోన్లు ట్యాప్ చేశారని చెప్పారని, ఇప్పుడు ఏమీ లేదని అంటున్నారని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ చేయాల్సిన ఖర్మ తమకు లేదని స్వయంగా కేసీఆర్ చెప్పారని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇకనైనా పాలనపై దృష్టి సారించాలని హితవు పలికారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సజ్జనార్ తీర్పు చెప్పడానికి ఆయన జడ్జి కాదని ఎద్దేవా చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో వచ్చిన అభియోగాలపై కోర్టులు తేల్చుతాయని అన్నారు. హైదరాబాద్ నగరంలో పట్టబగలు కాల్పులు, దోపిడీ ఘటనలు చోటు చేసుకుంటున్నాయని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సహజ వనరుల దోపిడీ జరుగుతోందని ఆరోపించారు. సింగరేణి కుంభకోణం అంశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి స్పష్టమైన సమాధానం రాలేదన్నారు. బొగ్గు కుంభకోణంపై సిట్టింగ్ జడ్జి, సీబీఐ విచారణ కోరుతుంటే ఎందుకు వెనక్కి పోతున్నారని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో సృజన్ రెడ్డి కాల్ డేటా తీస్తే అన్ని విషయాలు బయటకు వస్తాయని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ నిలదీస్తోందని, అందుకే సిట్‌ల పేరిట విచారణలు చేస్తూ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని మండిప



డ్డారు. పైశాచిక ఆనందం కోసం కేసీఆర్‌ను అంతసేపు విచారణ పేరుతో కూర్చోబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర బడ్జెట్‌పై కేటీఆర్ పెదవి విరిచారు. ఉపాధి హామీని కుదించారని, ఎరువులు, ఆహార రాయితీ, స్వచ్ఛ భారత్ నిధులు తగ్గించారని ఆరోపించారు. బయో ఫార్మా తయారీకి రూ. 10 వేల కోట్లు కేటాయించిన కేంద్రం హైదరాబాద్‌కు రూ.10 కూడా కేటాయించలేదని విమర్శించారు. ఢిల్లీకి 60 సార్లు వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాధించిందేమిటని ప్రశ్నించారు. రెండు పార్టీల నుంచి 8 మంది చొప్పున ఎంపీలు గెలిచినా రాష్ట్రానికి కలిగిన ప్రయోజనం ఏమీ లేదన్నారు.

# భారీగా పెరిగిన తలసరి అప్పు!

**న్యూఢిల్లీ :** ఇది గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 17 శాతం ఎక్కువ కావడం గమనార్హం. 2027 మార్చి నాటికి దేశ మొత్తం అప్పు అక్షరాలా రూ. 2,14,82,050 కోట్లకు చేరుతుందని అంచనా. 2019లో జీడీపీలో అప్పుల నిష్పత్తి 50 శాతం లోపు ఉండగా, ఇప్పుడు దాన్ని 55.6 శాతానికి పరిమితం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అంటే దేశ ఆర్థిక వ్యవస్థలో అప్పుల వాటా క్రమంగా పెరుగుతూనే ఉంది. మరోవైపు, 2026-27 ఆర్థిక సంవత్సరానికి జీడీపీలో ద్రవ్యలోటును 4.3 శాతంగా ప్రభుత్వం అంచనా వేసింది. ఖర్చులకు, ఆదాయానికి మధ్య ఉన్న ఈ భారీ వ్యత్యాసాన్ని భర్తీ చేసేందుకే కేంద్రం మళ్లీ అప్పుల బాట పడుతోంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆర్థిక పరిస్థితులు, వడ్డీ రేట్ల పెరుగుదల నేపథ్యంలో ఈ అప్పుల భారం భవిష్యత్తులో సామాన్యుడిపై పన్నుల రూపంలో లేదా సబ్సిడీల కోత రూపంలో పడే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# సర్పంచ్ ఎన్నిక కోసం కన్నకూతురు బలి

(మొదటిపేజీ తరువాయి)

నిజామాబాద్‌లో వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్ర నాందేడ్ జిల్లా ముఖేడ్ తాలూకా కేరూర్‌కు చెందిన పాండురంగ, త్వరలో జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయడానికి సన్నాహాలు చేసుకుంటున్నాడు. అయితే, ముగ్గురు పిల్లలు ఉంటే పోటీకి అనర్హత ఉందని పాండురంగ దారుణమైన నిర్ణయం తీసుకున్నాడు. తన ఆరేళ్ల పెద్ద కూతురు ప్రాచీని బైక్‌పై తీసుకొచ్చి నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం ఎఆర్‌పి శివారులో కాలువలో పడేసి చంపేశాడు. కెనాల్‌లో మృతదేహాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పాప మృతదేహాన్ని బయటకు తీసి.. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. విచారణలో కన్న తండ్రే హంతకుడని తేలింది. పాండురంగ్‌తో పాటు అతనికి సహకరించిన గణెలిష్ షిండేను అరెస్ట్ చేశా రు. బాలికను తీసుకువచ్చేందుకు ఉపయోగించిన బైక్, మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు నిజామాబాద్ సీపీ సాయి చైతన్య తెలిపారు. ఈ కేసులో మృతురాలు తండ్రి పాండురంగతో పాటు కేరూరు సర్పంచ్ గణెలిష్ ను పోలీసులు అరెస్ట్ చేశారు.

# గ్యారెంటీల పేరుతో ఓట్లు దండుకున్న కాంగ్రెస్

(మొదటిపేజీ తరువాయి)

రేవంత్ ప్రభుత్వం ఉండటం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ఉస్మానియా యూనివర్సిటీకి రూ.1000 కోట్లు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని.. కానీ నేటికి ఒక్క పైసా కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. ఆరోగ్య శ్రీ పథకం కింద వేల కోట్ల రూపాయిల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. రాష్ట్రంలో విద్య, వైద్యం పూర్తిగా కుంటుపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్కటీ సంపూర్తిగా అమలు కాలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్దిదారులకు అందుతున్నాయని.. తద్వారా లక్షలాది మంది లబ్ది పొందుతున్నారని వివరించారు. షో పుటప్ తప్ప.. రాష్ట్రంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు లేదంటూ రేవంత్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఓట్ల కలెక్షన్ల కోసమే ఇందిరమ్మ ఇళ్లు అంటూ ఎద్దేవా చేశారు. మున్సిపాలిటీలకు చేసిందేమిటో చెప్పాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన నిలదీశారు. 7 మున్సిపల్ కార్పొరేషన్లలో టాక్సీల పేరు మీద భారీ కుంభకోణం జరుగుతోందని విమర్శించారు. దీనిలో రూ. 250 కోట్లకుపైగా కుంభకోణం జరిగిందని వివరించారు. మున్సిపాలిటీలకు వచ్చే నిధుల్లో ప్రతి పైసా కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్నవేనని గుర్తు చేశారు. రాష్ట్రంలో రహదారులన్నీ అధ్వానంగా మారాయని.. నిత్యం రోడ్డు ప్రమాదాల వల్ల అనేక మంది మరణిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో క్రైమ్ విపరీతంగా పెరిగిపోయిందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలం అయిందన్నారు. డ్రగ్స్‌కు కేంద్రంగా



తెలంగాణ మారిపోయిందంటూ మండిపడ్డారు. హిందూ దేవాలయాలపై దాడులు పెరుగుతున్నాయన్నారు. చివరకు దేవాలయాల భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మారుతున్నాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. కమిషన్, కాంట్రాక్ట్, కరప్షన్ ప్రభుత్వమని అభివర్ణించారు. ఇది 40 పర్సెంట్ కమిషన్ ప్రభుత్వమని వ్యంగ్యంగా అన్నారు. తమ ఫోన్లు ట్యాపింగ్ చేసి.. తమపైనే కేసులు పెట్టారని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ చేయవలసిన అవసరం ఎందుకొచ్చిందంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. తొలుత బీజేపీ నేతల ఫోన్లనే ట్యాపింగ్ చేశారని గుర్తు చేశారు. సేవ్ తెలంగాణ.. ఓట్ బీజేపీ నినాదంతో ప్రజల్లోకి వెళ్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ప్రజలు ఆలోచించాలని, గతంలో రెండు పార్టీలకు అవకాశం ఇచ్చారని.. ఒకసారి బీజేపీకి కూడా అవకాశం ఇవ్వండంటూ టీ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు విజ్ఞప్తి చేశారు.

# యూపి సీఎం యోగి సంచలన నిర్ణయం

**ఉద్యోగుల స్థిరచరాస్తుల వివరాలు సమర్పించాలని ఆదేశం**

**లక్నో, ఫిబ్రవరి 2 :** ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆధిత్యనాథ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో అవినీతి రహిత పాలన దిశగా అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఉద్యోగుల స్థిర,చర ఆస్తులు అంటే ఒక ప్రదేశం నుంచి మరో ప్రదేశానికి తరలించే వాహనాలు ఇతర ఆస్తులతో స్థిరాస్తులైన ఇళ్లు, స్థలాల వివరాలను అందించాలని సూచించారు. ఇందుకోసం మానవ్ సంపద పేరుతో ఓ పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 8,66,261 ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. డిసెంబర్ 31,2025 నుంచి జనవరి 31,2026 వరకు వారి ఆస్తుల వివరాల్ని పోర్టల్‌లో పొందుపరచాలని ఆదేశించారు. నిర్ధేశించిన గడువు లోపు ఆస్తుల వివరాలు అందించాలని, లేదంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చీఫ్ సెక్రటరీ ఎస్పీ గోయల్ పర్యవేక్షించాలని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సీఎం యోగి ఆధిత్యనాథ్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఉద్యోగులు తమ తమ ఆస్తులు ఇవేనంటూ సంబంధిత ఆస్తుల వివరాల్ని మానవ్ సంపద్ పోర్టల్‌లో ఆధాలతో సహా అప్‌లోడ్ చేశారు. వారిలో 68వేల మంది ఉద్యోగులు వారి వివరాల్ని ఇవ్వలేదు. ఉద్యోగుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన యూపీ సీఎం వారి జనవరి జీతాల్ని నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఉద్యోగుల ఆస్తుల వివరాలు ఇచ్చే వరకు జీతాలు ఇవ్వకూడదని సంబంధిత శాఖ అధికారులకు స్పష్టం చేశారు. అంతేకాదు, ప్రమోషన్ల నిలిపివేయడం, వారిపై పెనాల్టీ విధిస్తామని హుకుం జారీ చేశారు.



# కులం కాదు.. గుణం చూసి ఓటేయండి

(మొదటిపేజీ తరువాయి)

తరఫున మంచి అభ్యర్థులు ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై పోటీ చేస్తున్నారని కవిత పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి కార్యాలయంలో సోమవారం మీడియాతో కవిత మాట్లాడారు. మాజీ మంత్రి కేటీఆర్ టార్గెట్‌గా విమర్శలు చేశారు. మునిసిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఎవరు నిలబడ్డ కారు గుర్తుపై ఓటు వేయాలని కేటీఆర్ చెబుతున్నారని ప్రస్తావించారు. చెడ్డ వాళ్లకి ఓటు వేయాలని కేటీఆర్ చెబుతున్నారా అని ప్రశ్నించారు. కేటీఆర్ మాటలు నియంతృత్వం, రాచరికపు పోకడలకు నిదర్శనమని విమర్శించారు. రేవంత్‌రెడ్డితో హరీశ్‌రావు కుమ్మక్కు అయి.. నాటకాలాడుతున్నారని కవిత విమర్శలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో ఫెయిర్‌గా విచారణ జరగాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై కేసీఆర్‌ని సిట్ విచారణకు పిలిచిందని ప్రస్తావించారు. ఈ కేసులో సిట్ విచారణకు పిలిస్తే ఎవరైనా పోక తప్పదని కవిత స్పష్టం చేశారు. కేందప్రభుత్వం ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో తెలంగాణకు మోదీ సర్కార్ అన్యాయం చేసిందని కవిత విమర్శలు చేశారు. హైదరాబాద్‌లో వంసగా అగ్నిప్రమాదాలు జరుగుతున్న ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రశ్నించారు. గంజాయి ముఠా దాడులకు పాల్పడుతున్న కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి హార్వర్డ్ యూనివర్సిటీ ఫీజు సొంతంగా కట్టుకున్నారా..? ప్రభుత్వ సొమ్ముతో కట్టారా అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ఈ విషయంపై ప్రజలకు సమాధానం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ వెళ్లి ఎన్ని ఏంఓయూలు చేసుకున్నారని నిలదీశారు. ఫేక్ కంపెనీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఓయూలు చేసుకుందని ఆక్షేపించారు. కాంగ్రెస్ ఫేక్ ఎంఓయూలపై యువత దృష్టి పెట్టాలని సూచించారు. ఫేక్ ఏంఓయూలపై జాగృతి పోరాటం చేస్తుందని కవిత పేర్కొన్నారు.

# పట్టణాల్లో కాంగ్రెస్‌నే గెలిపించండి

- బీఆర్ఎస్‌ను ఓడిస్తేనే అభివృద్ధి సాధ్యం
- బీజేపీకి 8మంది ఎంపీలున్నా రాష్ట్రానికి శూన్యం
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపు

**జయశంకర్ భూపాలపల్లి, ఫిబ్రవరి 2 :** రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రజలకు పిలుపునిచ్చారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పట్టణ ప్రాంత ప్రజలకు ఒరిగిందేమీ లేదని, అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. పట్టణ ప్రజలకు న్యాయం జరగాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించి, కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా మున్సిపల్ శాఖ బాధ్యతలను నిర్వహిస్తూ, పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు , సంక్షేమ పథకాల అమలుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని వివరించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తామని, మున్సిపాలిటీలను అభివృద్ధి పథంలో నడిపిస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..తెలంగాణ నుంచి ఎనిమిది మంది బీజేపీ పార్లమెంట్ సభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ, కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులను సాధించడంలో వారు పూర్తిగా విఫలమయ్యారని శ్రీధర్ బాబు విమర్శించారు. ఇంతమంది ఎంపీలు ఉండి కూడా నిధులు రాకపోవడం బాధాకరవని, ఇది రాష్ట్ర ప్రజలకు జరిగిన అవమానమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ బడ్జెట్ తెలంగాణ ప్రజల ఆశలపై నీళ్లు చల్లిందని, పూర్తిగా నిరాశజనకంగా ఉందని ఆయన విమర్శించారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర విభజన జరిగి ఇన్నేళ్లవుతున్నా, విభజన చట్టంలోని 42 కీలక అంశాలు నేటికీ పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉండటం కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. ఈ సమావేశాల్లోనైనా ఆ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ఆశించామని, కానీ కేంద్రం మళ్ళీ మొండిచేయి చూపిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా కేంద్రం వెంటనే స్పందించి విభజన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రతిష్టాత్మక సంస్థల విషయంలో కేంద్రం అనుసరిస్తున్న తీరును శ్రీధర్ బాబు ఎండగట్టారు. తెలంగాణకు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెం ట్ ఐఐఎం వంటి ఉన్నత విద్యాసంస్థ వస్తుందని రాష్ట్రం ఎంతో ఆశగా ఎదురుచూసిందని, కానీ బ్జడెట్‌లో దాని ఊసే లేకపోవడం దారుణమన్నారు. అలాగే హైదరాబాద్ నగరవాసుల చిరకాల స్వప్నమైన మెట్రో ఫేజ్-2 విస్తరణకు నిధులు కేటాయిస్తారని ఆశించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. విద్యా రంగంలో కేంద్రీయ , నవోదయ విద్యాలయాల కేటాయింపులో కూడా రాష్ట్రానికి మొండిచేయి ఎదురైందని విమర్శించారు. ఐటి , పారిశ్రామిక రంగంలో కీలకమైన సెమీ కండక్టర్ చిప్స్ మ్యానుఫ్యాక్చరింగ్ పరిశ్రమలను తెలంగాణకు కేటాయించడంలో కేంద్రం పక్షపాత ధోరణి ప్రదర్శిస్తోందని, గతంలోనూ ఇదే జరిగిందని ఆయన గుర్తు చేశారు. అయితే, తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న లైఫ్ సైన్సెస్ , ఫార్మా పాలసీలను కేంద్ర ప్రభుత్వం ఆదర్శంగా తీసుకోవడం మన పాలనకు నిదర్శనమని చెప్పారు. అభివృద్ధి విషయంలో రాజీ పడకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని, కేంద్రం కూడా తన బాధ్యతను గుర్తించి సంక్షేమ కార్యక్రమాలకు నిధులు విడుదల చేయాలని కోరారు.



# భారత్‌కు గుడ్‌న్యూస్ చెప్పిన డొనాల్డ్ ట్రంప్


## ప్రతీకార సుంకాలనూ 18 శాతానికి తగ్గిస్తున్నామని వెల్లడి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 :** భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. భారత్‌తో వాణిజ్య ఒప్పందానికి అంగీకరిస్తున్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ప్రతీకార సుంకాలనూ 18 శాతానికి తగ్గిస్తున్నామని వెల్లడించారు. అమెరికాపై విధిస్తున్న సుంకాలను సున్నా స్థాయికి చేర్చడానికి, రష్యా నుంచి చమురు దిగుమతులను నిలిపేయడానికి భారత్ అంగీకరించిందని తెలిపారు. ట్రంప్ ప్రకటనతో ఇప్పటిదాకా భారత్ ఉత్పత్తులపై పడుతున్న 50 శాతం(ఇందులో రష్యా నుంచి చమురు కొంటున్నందుకు విధించిన 25 శాతం అదనపు సుంకం ఉంది) సుంకాలు 18 శాతానికి తగ్గుతాయి. శ్వేతసౌధం కూడా ఈ అదనపు సుంకాల తొలగింపును ధ్రువీకరించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి సోమవారం ట్రంప్ ఫోన్ చేశారు. అనంతరం తన సోషల్ మీడియా వేదిక ట్రూత్‌లో ప్రకటన చేశారు. "ప్రధాని మోదీతో మాట్లాడటాన్ని గౌరవంగా భావిస్తున్నా. నాకున్న గొప్ప స్నేహితుల్లో ఆయన ఒకరు. భారత్‌కు ఆయన శక్తిమంతమైన, గౌరవప్రదమైన నాయకుడు. మేం చాలా విషయాలు మాట్లాడుకున్నాం. వాణిజ్యం, రష్యా- ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు, రష్యా చమురు కొనుగోలు నిలిపివేత, అమెరికా, వెనెజువెలా నుంచి భారత్ మరింత చమురు కొనుగోలు వంటి అంశాలపై చర్చించాం. ఇది ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలకగలదని అనుకుంటున్నా. మోదీపై గౌరవంతో ఆయన విజ్ఞప్తిమేరకు వెంటనే వాణిజ్య ఒప్పందానికి అంగీకరిస్తున్నా. అమెరికా ఉత్పత్తులను భారీగా కొనేందుకు భారత ప్రధాని కట్టుబడి ఉన్నారు. 500 బిలియన్ డాలర్లకుపైగా విలువైన ఇంధనం, టెక్నాలజీ, వ్యవసాయ ఉత్పత్తులు, బొగ్గు, ఇతర ఉత్పత్తుల కొనుగోళ్లకు అదనంగా మరిన్ని దిగుమతులకు ఆ దేశం సిద్ధంగా ఉంది. వారితో మాకున్న అద్భుతమైన బంధం మునుపెన్నడూ లేనంత బలంగా ముందుకు సాగనుంది. మోదీ, నేను అన్ని విషయాలను చక్కబెడుతున్నాం' అని ట్రంప్ పేర్కొన్నారు.



### ఇది ఎంతో సంతోషకరం : మోదీ

ట్రంప్ ప్రకటనపై మోదీ స్పందించారు. భారత ఉత్పత్తులపై ఇక నుంచీ 18 శాతం అమెరికా సుంకమే అమలు కానుందని ప్రధాని మోదీ వెల్లడించారు. ఇది ఎంతో సంతోషకరమని ఎక్స్‌లో వ్యాఖ్యానించారు. 'అద్భుత ప్రకటన చేసినందుకు 140 కోట్ల మంది భారతీయుల తరపున అధ్యక్షుడు ట్రంప్‌నకు చాలా చాలా ధన్యవాదాలు' అని పేర్కొన్నారు. అయితే ఆయన వాణిజ్య ఒప్పందం గురించి ప్రస్తావించలేదు. 'ప్రపంచంలోని రెండు అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలు, అతి పెద్ద ప్రజాస్వామ్య దేశాలు కలిసి పని చేస్తే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది. ఎన్నో అవకాశాలకు ద్వారాలు తెరుచు కుంటాయి. ప్రపంచ శాంతికి, సుస్థిరతకు, సుసంపన్నతకు ట్రంప్ నాయకత్వం ఎంతో కీలకం. శాంతి కోసం ఆయన చేసే ప్రయత్నాలకు భారత్ పూర్తి మద్దతిస్తుంది. రెండు దేశాల భాగస్వామ్యాన్ని అత్యున్నత స్థాయికి చేర్చేందుకు ఆయనతో సన్నిహితంగా కలిసి పని చేసేందుకు ఎదురుచూస్తున్నా' అని మోదీ వివరించారు.



# లోక్‌సభలో రాహుల్ ప్రసంగంపై గందరగోళం

## అడ్డుకున్న మంత్రులు రాజ్‌నాథ్, అమిత్ షా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 :** రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా లోక్‌సభలో సోమవారం గందరగోళం తలెత్తింది. విపక్ష నేత రాహుల్ గాంధీ తన ప్రసంగంలో ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ ముకుంద్ నరవణెళి రాసిన పుస్తకంలోని ఒక వాక్యాన్ని ప్రస్తావించడంతో గందరగోళం చెలరేగింది. వెంటనే రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రాహుల్ ప్రసంగాన్ని అడ్డుకున్నారు. నరవణెళి పుస్తకం ఇంకా పబ్లిష్ కాలేదని, ప్రచురితం కాని పుస్తకం నుంచి వ్యాఖ్యలను పార్లమెంటరీ ప్రొసీడింగ్స్‌లో ఎలా ప్రస్తావిస్తారని నిలదీశారు. స్జబెక్ట్‌పై మాట్లాడాలన్నారు. రాజ్‌నాథ్ సింగ్ లేవనెత్తిన అభ్యంతరాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా సమర్థించారు. 'మ్యాగజైన్ ఏదైనా రాయవచ్చు. పుస్తకం అధికారికంగా ప్రచురితం కానప్పుడు దానికి విశ్వసనీయత ఉండదు' అని అన్నారు. విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ రాహుల్ మాట్లాడటం సరికాదన్నారు. పార్లమెంటరీ విధివిధానాలను పాటించాలని సూచించారు. దీంతో స్పీకర్ జోక్యం చేసుకుని ఆ పుస్తకం ఎక్కడుందో చూపించాలని అడిగారు. ప్రతిపక్ష నేతగా మీరు ఆరోపణలు చేస్తున్నారే కానీ సభ నిబంధనలను పాటించడం లేదన్నారు. ఇది సరైన పద్ధతి కాదన్నారు. దీంతో రాహుల్ వెంటనే స్పందించారు. 'ఏమి మాట్లాడమంటారో దయచేసి మీరే చెప్పండి' అన్నారు. దీనిపై స్పీకర్ వెంటనే జవాబిచ్చారు. నేను మీ సలహాదారుని కాదు. స్పీకర్‌గా సభ సజావుగా సాగేలా చూడటం నా బాధ్యత. నిర్దేశిరచిన స్జబెక్ట్ మీదే చర్చ ఉండాలి' అన్నారు. దీంతో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.

# భారత్ సరిహద్దుల్లోకి చైనా చొరబాట్లు

## ఆర్మీ మాజీ చీఫ్ నరవణెళి పుస్తకంలో వెల్లడి
## సభలో ప్రసంగించకుండా అడ్డుకున్నారు : రాహుల్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 :** భారత సరిహద్దుల్లోకి చైనా సైన్యం చొరబడుతోందనే మాటలు తాను చెప్పినవి కావని, స్వయంగా ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ ముకుంద్ నరవణెళి తన పుస్తకంలో రాసినవేనని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ తెలిపారు. వాస్తవాలు బయటకు రాకూడనే ఉద్దేశంతోనే ఆ పుస్తక ప్రచురణను కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటోందని ఆరోపించారు. జాతీయ భద్రతకు సంబంధించిన విషయాలు చెబుతాననే భయంతోనే లోక్‌సభలో తన ప్రసంగం మొదట్లోనే అడ్డుకున్నారని చెప్పారు. లోక్‌సభ వాయిదా పడిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, మాజీ ఆర్మీ చీఫ్ పుస్తకం బయటకు వస్తే మన సైన్యాన్ని ప్రభుత్వ నేతలు ఎలా నిరాశపరుస్తున్నరనేది ప్రజలు తెలుసుకుంటారని చెప్పారు.మాజీ ఆర్మీ చీఫ్ తన దృష్టికోణాన్ని ఎందుకు చెప్పకూడదు? ఆయన ఏమి చెప్పి ఉంటారని ప్రభుత్వం భయపడుతోంది? అని రాహుల్ ప్రశ్నించారు. 'ప్రధాన మంత్రి గురించి, రాజ్‌నాథ్ సింగ్ గురించి పుస్తకంలో స్పష్టంగా రాశారని నేను చెప్పదలచుకున్నాను. ఒక ఆర్టికల్‌లో కూడా ఈ విషయం వచ్చింది. నేను ఆ ఆర్టికల్‌ను ప్రస్తావించాను. దాంతో నన్ను మాట్లాడకుండా అడ్డుకున్నారు. అసలు విషయాలు బయటకు వస్తాయనే భయమే అందుకు కారణం. మాజీ ఆర్మీ చీఫ్ తన పుస్తకంలో ఏమి రాశారో, ఆయనకు రాజ్‌నాథ్ సింగ్, ప్రధాని మోదీ ఏ ఆదేశాలు ఇచ్చారో, వారి మధ్య జరిగిన సంభాషణలు ఏమిటో సభలో చెప్పాలనుకున్నాను. కానీ రెండు,మూడు లైన్లు మాట్లాడగానే నన్ను ప్రసంగించకుండా అడ్డుకున్నారు' అని రాహుల్ తెలిపారు.

# రాహుల్‌ను అడ్డుకోవడం సరికాదు

## లోక్‌సభలో ప్రభుత్వ తీరును తప్పుపట్టిన శశిథరూర్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 2 :** రాహుల్ గాంధీ లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలపై అధికార పక్షం అతిగా స్పందించిందని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ వ్యాఖ్యానించారు. మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణెళి రాసిన పుస్తకం లోని విషయాలతో వచ్చిన ఒక ఆర్టికల్‌ను రాహుల్ తన ప్రసంగంలో ప్రస్తావిస్తుండగా అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం తలెత్తి సభ వాయిదా పడింది. అనంతరం మీడియా సమావేశంలో రాహుల్‌కు బాసటగా శశిథరూర్ స్పందించారు. తన ఆందోళనను బయటపెట్టే అవకాశం ఆయనకు ఎప్పుడూ రాలేదు' అని శశిథరూర్ పేర్కొన్నారు. ఆ కథనం బలగాలను కానీ సైనికులను కానీ తప్పుపట్టలేదని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న, తీసుకోకుండా పోయిన కొన్ని అంశాలను మాత్రమే రాహుల్ గాంధీ ప్రస్తావించాలనుకున్నారని, దానికి ప్రభుత్వం అంత అతిగా స్పందించాల్సిన అవసరం లేదని అన్నారు. రాహుల్ లేవనెత్తాలనుకున్న అంశం గురించి ప్రజలకు తెలిసిందేనని, ఆయన ఓ మ్యాగజైన్‌లో ప్రచురితమైన కథనంగా ఆధారంగానే మాట్లాడారని వివరించారు. ఆ పుస్తకం ప్రచురితం కాలేదని ప్రభుత్వం అభ్యంతరం చెప్పడానికి బదులుగా ఆయనకు మాట్లాడే అవకాశం ఇచ్చి ఉండాల్సి ఉందని శశిథరూర్ అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం అతిగా స్పందించాల్సిన అవసరం లేదు. అది సభ వాయిదాకు దారితీసింది. చర్చ కొనసాగించి ఉంటే పార్లమెంటులో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ప్రతిబింబించి ఉండేది. నిజాలు తప్పయితే నిజాలను సవరించాలి. కానీ నిజాలను ప్రసారం కాకుండా అడ్డుకోకూడదు' అని శశిథరూర్ వ్యాఖ్యానించారు. పండిట్ జవహర్‌లా నెహ్రూ హయాంలో పార్లమెంటులో జరిగిన కీలక చర్చను ఈ సందర్భంగా శశిథరూర్ ప్రస్తావించారు. 1962లో చైనా-భారత్ యుద్ధం జరుగుతుండగా పార్లమెంటు సమావేశమైందని, ఒకవైపు యుద్ధం జరుగుతుండగా చర్చలను పొడిగించి మరీ నిర్వహించారని చెప్పారు. 'అప్పుడు ఎలాంటి విప్‌లు లేవు. ప్రభుత్వ ఎంపీలు సైతం ప్రభుత్వాన్ని, ప్రధానమంత్రి నెహ్రూను సైతం విమర్శించగలిగేవారు' అని తెలిపారు. 1965, 1971 యుద్ధాల సమయంలోనూ పార్లమెంటు సమావేశాలను ఏర్పాటు చేసి ఆ వివరాలను ఎంపీలతో పంచుకోవడం, దేశ ప్రజలను పరిగణనలోకి తీసుకోవడం జరిగిందని ఆయన వివరించారు.

# చెట్టును బలంగా ఢీకొన్న టూవీలర్

## ఇద్దరి ప్రాణాలను మింగిన అతివేగం

**తిరుపతి, ఫిబ్రవరి 2 :** తిరుపతి జిల్లా నాగలాపురం మండలం కృష్ణాపురం వద్ద సోమవారం రోడ్డు ప్రమాదం జరిగింది. చెన్నై నుంచి తిరుపతికి వ్యక్తిగత పనుల నిమిత్తం వెళ్తున్న ఇద్దరు యువకులు ప్రమాదానికి గురయ్యారు. కృష్ణాపురం వద్ద ఉన్న ప్రమాదకరమైన మలుపులో వేగంగా వస్తున్న బైక్.. ఒక్కసారిగా అదుపుతప్పి హైవే పక్కనే ఉన్న చింత చెట్టును బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులకు తల భాగంలో తీవ్ర గాయాలు కావడంతో ఘటనా స్థలంలోనే మృతిచెందారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను సమీపంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.




# జీరా రైస్‌లో గుట్కా ప్యాకెట్

## విద్యార్థుల ఆగ్రహం

**నల్గొండ:** విద్యార్థులు తినే భోజనంలో గుట్కా ప్యాకెట్ రావడం కలకలం రేపింది. ఈ ఘటన నల్గొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీలోని బాయ్స్ హాస్టల్‌లో చోటుచేసుకుంది. విద్యార్థులకు వడ్డించిన జీరా రైస్‌లో గుట్కా ప్యాకెట్ వచ్చింది. దీంతో వంట గిన్నెలతో వర్సిటీ ప్రధాన ద్వారం వద్ద విద్యార్థులు బైఠాయించి నిరసనకు దిగారు. గతంలో కూడా అన్నంలో క్రిమికీటకాలు వచ్చాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా.. యూనివర్సిటీ సిబ్బంది పట్టించుకోవట్లేదన్నారు. ఈ ఘటనపై ఎంజీయూ వీసీ అల్తాఫ్ హుస్సేన్ స్పందించారు. విచారణ చేపట్టి.. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఫోన్ ట్యాపింగ్ దుశ్చర్యలు బయటపడాల్సిందే

- దోషులు ఎవరో తేల్చాల్సి ఉంది
- ఎవరిపైనా కక్షసాధింపు చర్యలు లేవు
- మంత్రి శ్రీధర్ బాబు స్పష్టీకరణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 2 :** ఫోన్ ట్యాపింగ్ కేసుపై తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. చట్టం తన పని తాను చేస్తుందని స్పష్టం చేశారు. భార్యాభర్తల సంభాషణలు వినే దుశ్చర్యకు పాల్పడితే విచారణ జరపాలా వద్దా అని ప్రశ్నించారు. తప్పుచేసి మాపైనే అభియోగాలు మోపుతున్నారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డికి ఎవరి మీదా కక్ష సాధింపు ఆలోచన లేదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం రాష్ట్రానికి చెడ్డపేరు తెచ్చిందన్నారు. సాధారణంగా ఉగ్రవాదులు, ఆటంకవాదుల ఫోన్లను ట్యాప్ చేస్తారని.. కానీ ఇక్కడ నాయకులు, జడ్జిలు, వ్యాపారవేత్తల ఫోన్లనే ట్యాప్ చేశారని చెప్పారు. ఆధారాలు లభించిన నేపథ్యంలో విచారణ జరుగుతోందని తెలిపారు.ఫోన్ ట్యాపింగ్ ఎవరు చేశారు? ఎందుకు చేశారో.? తేల్చాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. బీజేపీ నేతలు బండి సంజయ్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ధర్మపురి అర్వింద్ ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ చేయాలని డిమాండ్ చేశారని ప్రస్తావించారు. వారి కుటుంబ సభ్యులు ఫోన్ ట్యాపింగ్ జరిగిందని బీజేపీ నేతలు చెబుతున్నారన్నారు. ఈ నీచానికి ఎవరు ఒడిగట్టారో విచారణ జరిపిస్తున్నామని తెలిపారు. దుశ్చర్యకు పాల్పడ్డవారికి శిక్ష తప్పదని హెచ్చరించారు.

# మేం గేట్లు తెరిస్తే బిఆర్ఎస్‌లో ఎవ్వరూ మిగలరు

## మంత్రి అడ్లూరి సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, ఫిబ్రవరి 2 :** మేం గేట్లు ఓపెన్ చేస్తే బీఆర్ఎస్ పార్టీలో ఎవరూ మిగలరని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రేవంత్ రెడ్డిని కాదని కేసీఆర్ దగ్గరికి వెళ్లే నేతలు ఎవరూ ఉండరని మంత్రి స్పష్టం చేశారు. బిఆర్ఎస్‌లో చేరేందుకు ఎవరు కూడా సిద్ధంగా లేరన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పందించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌లో చేరికలు ఉంటాయని కేసీఆర్ అనడం హాస్యాస్పదమ న్నారు. బీఆర్ఎస్.. పదేళ్లలో కాంగ్రెస్ నేతలపై పెట్టిన అక్రమ కేసులపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఈ సందర్భంగా లక్ష్మణ్ డిమాండ్ చేశారు. తాము రెండేళ్లలో బీఆర్ఎస్ నేతలపై ఎలాంటి అక్రమ కేసులు పెట్టలేదన్నారు. అక్రమంగా దోచుకున్న డబ్బులతో బీఆర్ఎస్ నేతలు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారని విమర్శించారు. తప్పు చేయకపోతే విచారణకు సహకరించాలి తప్ప.. భయపడటం ఎందుకని ఆయన అన్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో ఎన్నో దుర్మార్గాలు జరిగాయన్నారు. అవన్నీ బయటపడాల్సి ఉందన్నారు.



# కార్యకర్తలకు కేటీఆర్ కృతజ్ఞతలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 2 :** ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను సిట్ విచారణకు పిలువడాన్ని నిరసిస్తూ ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి. గ్రామగ్రామాన బీఆర్ఎస్ శ్రేణులు తమ అధినేతకు మద్దతుగా కదం తొక్కారు. కార్యకర్తలు ఎక్కడికక్కడ సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ నేపథ్యంలో గ్రామగ్రామాన గర్జించిన కార్యకర్తలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కృతజ్ఞతలు తెలియజేశారు. 'నిన్న ఉదయం నుంచే గ్రామగ్రామాన గర్జించిన మా కార్యకర్తలకు, సోషల్ మీడియాలో మద్దతుగా నిలిచిన వారియర్‌లకు, ప్రతి పట్టణంలో కదంతొక్కి మోటర్ సైకిల్ ర్యాలీలు, రాస్తారోకోలు, ధర్నాలు, నిరసనలతో హోరెత్తించి ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేలా గొప్పగా పోరాడిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు' అని కేటీఆర్ తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు.

# 9, 10 తేదీల్లో ఉస్మానియాలో తెలుగు లిటరరీ కాంగ్రెస్

**హైదరాబాద్, ఫిబ్రవరి 2 :** ఈనెల 9, 10 తేదీల్లో రూమ్ నెంబర్ 133, ఆర్ట్స్ కళాశాల, ఉస్మానియా విశ్వవిద్యాలయం రెండు రోజులపాటు రెండవ తెలుగు లిటరరీ కాంగ్రెస్ జరగబోతోంది. యువరచయితల సాహిత్య సజన కేంద్రంగా జరగబోతున్న ఈ కాంగ్రెస్లో మొత్తం పది సెషన్లు ఉంటాయి. దాదాపు 55 మంది యువ కవులు, రచయితలు, నవలాకారులు, విమర్శకులు, సినిమా రచయితలు పాల్గొంటారని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాసిం తెలిపారు. ఈ రెండు రోజులూ ఆర్ట్స్ కళాశాల ముందు బహిరంగ ఆవరణలో కవితా దునియా, కవిత జిందగీ పేర్లతో కవితా పఠనం, గాన/కళా ప్రదర్శనలు జరుగుతాయి. దీంట్లో దాదాపు 40 మంది యువ కవిగాయకులు, జానపద వత్తికళా ప్రదర్శకులు పాల్గొంటారు. ఈ రెండవ కాంగ్రెస్ కు డైరెక్టర్‌గా ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్, ప్రొఫెసర్ చింతకింది కాశీం, కన్వీనర్‌గా తెలుగుశాఖ అధ్యక్షులు, ఆచార్య సాగి కమలాకర శర్మవ్యవహరిస్తారు.

# మసిపూసి మారేడుకాయ!



**మసిపూసి మారేడుకాయ చేయడమంటే ఇదే. దేశంలో ప్రజల ఆకలిబాధలను, పరిస్థితులను,రోదనలను పట్టించుకోకుండా బడ్జెట్ యధావిధిగా ప్రవేశ పెట్టారు. గత 9 ఏళ్లుగా నిర్మలా సీతారామన్ బడ్జెట్ వల్ల దేశంలో మార్పులు ఏమైనా వచ్చాయా అని చర్చిస్తే..వచ్చాయనే చెప్పాలి. దేశంలో ఆర్థిక మందగమనం సాగుతోంది. ప్రజల కొనుగోలు శక్తి తగ్గింది. నిత్యాసవర వస్తువులతో పాటు అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగాయి. ముఖ్యంగా ఔషధాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. కోవిడ్ తరవాత ధరలను పరిశీలిస్తే 200 నుంచి 500 శాతం వరకు ఔషధాల ధరలు పెరిగాయి. సామాన్యులు వైద్యం చేయించుకునే మాటెలా ఉన్నా..మందులు కొనుక్కుని వేసుకునే దిక్కులేకుండా పోయింది.**

బడ్జెట్ ప్రగతిశీలమైతే ఇవన్నీ ప్రభావం చూపాలి. చూపడం లేదంటే బడ్జెట్‌తో ప్రజలకు ఒరిగిందేమీ లేదని గుర్తించాలి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో మార్పురావడం లేదు. ప్రజల చేతుల్లో డబ్బులు ఆడడం లేదు. సంపాదించింది తిండికి కూడా సరిపోవడం లేదు. ఇలా నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మరోసారి సామాన్యులను నిజంగానే వంచించింది. ఒకదాని తరువాత ఒకటిగా చోటుచేసుకుంటున్న అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలంటూ ఆర్థిక సర్వే చేసిన హెచ్చరికలను సైతం బేఖాతరు చేసింది. కొద్దిమంది కోటీశ్వరుల ప్రయోజనాలను రక్షించేదిగా మాత్రమే బడ్జెట్ ఉంది. వరుసగా తొమ్మిదవసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తన ప్రసంగంలోఘనంగా చెప్పిన 'సంస్కరణల ఎక్స్‌ప్రెస్' నిర్దాక్షిణ్యంగా సగటుజీవి పైనుండి దూసుకెళ్ళింది. ఫలితం 53,47,315 కోట్ల రూపాయల బడ్జెట్ సామాన్యులను ప్రమాదంలోకి నెట్టింది. కార్పొరేట్లకు, కోటీశ్వరులకు రాయితీలు, వరాల వర్షం కురిపించి నప్పుడు గుర్తుకురాని ఆర్థిక క్రమశిక్షణ కార్మికులకు, రైతులకు, వ్యవసాయ కూలీలకు, మధ్య తరగతి ప్రజానీకానికి మాత్రం గుర్తు చేశారు. దేశంలోని కోటానుకోట్ల జనానికి మేలు చేసేదిలా బడ్జెట్ లేదన్నది ముమ్మాటికీ నిజం. ప్రతిపక్ష సభ్యులు మొదలు, ఆర్థిక సంస్కరణ అభిలాషులు సైతం దీనిని అంగీకరిం చారు. ఫలితంగా వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్యం, ఆరోగ్యం, సామాజిక సంక్షేమం ఇలా ఒకటేమిటి?అన్ని రంగాల సాధారణ ప్రజానీకానికి సంబంధించిన పథకాల కేటాయింపుల్లో కోతలు పడ్డాయి. చివరికి, మహిళా సంక్షేమం, అభివృద్ధి కోసం కేటాయించే 'జెండర్ బ్జడెట్'కూ నిధులలోనూ కోత పెట్టడం మోడీ సర్కారు తీరుకు నిదర్శనం. దీంతో రానున్న రోజుల్లోనూ నిరుద్యోగం, అధికధరలు, జీవన వ్యయాలు పెరగడం, ఉపాధి కోత వంటి కష్టాలు తప్పవన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. కేంద్రబడ్జెట్‌లో సామాన్యులకు నేరుగా ప్రయోజనం కల్పించే చర్యలు పెద్దగా లేవు.

గత ఏడాదిలో ఆదాయ పన్ను, జీఎస్టీల్లో భారీ కోతలతో ఉపశమనం కల్పించిన ప్రభుత్వం ఈసారి వాటి జోలికి వెళ్లలేదు. అయితే పలు విభాగాల్లో మినహాయింపు లను ఇవ్వడం ద్వారా పరోక్షంగా సాయం చేసేందుకు ప్రయత్నించినట్లు చెప్పుకుంది. అయితే అది ఏమేర ప్రతిఫలిస్తుందన్నది చూడాలి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో.. మధ్య తరగతి వారు, చిన్న ఇన్వెస్టర్లకు పలు అంశాల్లో మినహాయింపులను ప్రకటించారు. వ్యవసాయం, విద్య, చిన్న పరిశ్రమలు, ఆరోగ్య రంగం, ÷నాన్షియల్ మార్కెట్లు, ఐటీ రంగం, రవాణా మౌలిక వసతులు, పర్యాటకం, క్రీడా రంగాల ద్వారా సామాన్యులకు పరోక్షంగా ప్రయోజనం కల్పించే చర్యలను మంత్రి వెల్లడించారు. పోటీతత్వం పెంచడంతోనే ఆర్థికవృద్ధిని వేగవంతం చేయగలమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఉత్పాదకతను, పోటీతత్వాన్ని పెంచడం ద్వారా నిలకడగల ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడం, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం, వారి సామర్థ్యాలను మెరుగుపరచడం, ప్రతి కుటుంబం, సమాజం, ప్రాంతం వృద్ధికి వనరులు, అవకాశాలను పొందేలా చూడటం అనే మూడు 'కర్తవ్యాలు'ను ప్రభుత్వం చేపట్టిందని మంత్రి పేర్కొన్నా.. గత 9 ఏళ్లుగా ఇవేమీ కనిపించడం లేదు. ఏటా కొత్తకొత్త ప్రకటనలతో మభ్య పెట్టడం సాధ్యం కాదని పాలకుల తెలుసుకుంటే మంచిది. ఈ కర్తవ్యాలను సక్రమంగా నెరవేర్చడానికి సంస్కరణల ఎక్స్‌ప్రెస్ వేగంగా ముందుకు సాగుతుందని వ్యాఖ్యానించారు.

గత 12ఏళ్ళుగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల ఫలితమే ఈనాటి అనిశ్చిత పరిస్థితుల్లో కూడా నిలకడగల వృద్ధిని, ఆర్థిక సుస్థిరతను సాధించగలిగామని నిర్మలమ్మ చెప్పుకున్నారు. అయితే ఈ లెక్కలు దేనిని బేరీజు వేసుకుని చెప్పారన్నది అర్థం కావడం లేదు. గ్రామాలకు వెళితే ప్రజల జీవన పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలుస్తాయి. వారికి ఇంకా ఉచిత బియ్యం అందిస్తున్నామంటే, వారి అర్థిక పరిస్థితిని గమనించవచ్చు. రైతులు ధాన్యం పండిస్తున్నా గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. తిండి గింజలు కొనుక్కోలేక సామాన్యులు విలవిల్లాడుతున్నారు. అయితే కేన్సర్ పేషెంట్లకు ఊరట కలిగించేలా కీలక నిర్ణయం తీసుకున్నారు. కేన్సర్ చికిత్స కోసం విదేశాల నుంచి దిగుమతి చేసుకునే అత్యావశ్యక ఔషధాలపై దిగుమతి సుంకాన్ని మినహాయిస్తారు. దీనిలో భాగంగా 17 రకాల ఔషధాలు ధరలు తగ్గుతాయి. అరుదైన వ్యాధుల చికిత్సకు ఉపయోగించే మరో ఏడు కీలక ఔషధాలపై కూడా దిగుమతి సుంకాలు తగ్గుతాయి. కేన్సర్ చికిత్సలో వాడే మందులు, ఇతర ఔషధాలు, ఆహార పదార్థాలు, పరికరాలపై కూడా సుంకాలు తగ్గుతాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ఆకళింపు చేసుకోకుండా ఎన్ని బడ్జెట్లు ప్రవేశ పెట్టినా భారత పురోగతి కాగితాలకే పరిమితం అవుతుంది.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి సుప్రీంలో ఎదురుదెబ్బ

## సోషల్ మీడియా పోస్టులపై అప్పీల్ తిరస్కరణ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 :** కాంగ్రెస్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో మ–రోసారి ఎదురుదెబ్బ తగలింది. సామాజిక మాధ్యమాల పోస్టుల పై రాష్ట్ర ప్రభుత్వం అడ్డగోలుగా కేసులు పెట్టడం ఏ మాత్రం చెల్లదంటూ గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పీల్‌ను అత్యున్నత ధర్మాసనం తిరస్కరిం చింది. సోషల్ మీడియా పోస్టులపై అక్రమ కేసులు పెట్టడం ఏమాత్రం చెల్లదని గత ఏడాది సెప్టెంబర్‌లో హైకోర్టు సంచలన తీర్పును ఇచ్చింది. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులతో పాటు చట్టాల స్ఫూర్తితోనే పోలీసులు పని చేయాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ తీర్పు అప్రజాస్వామిక పద్ధతులతో సోషల్ మీడియా యాక్టివిస్టులను అణచివేయాలని చూస్తున్న ప్రభుత్వానికి ఒక హెచ్చరికగా మారింది. ఒక ట్వీట్ చేసినందుకు సామాజిక మాధ్య మాల్లో పోస్ట్ చేసినందుకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ముఖ్యమం త్రికి వ్యతిరేకంగా పోస్టులు చేసినందుకు కేసులు పెడతామంటే చెల్లదని, కేసులు పెట్టే ప్రతి వ్యక్తి ఏ విధంగా తనకు వ్యక్తిగతంగా నష్టం జరిగిందో చెప్పాల్సిన అవసరం బాధ్యత ఉంటుందని అప్పుడే ఎఫ్ఐఆర్లు నమోదు చేయాలని కఠినమైన ఆదేశాలను మార్గదర్శకాలను జారీ చేసింది. ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా చేసిన పోస్టుల వలన మనోభావాలు దెబ్బతిన్నాయి, సామాజిక సమతుల్యత దెబ్బతింటుంది అంటూ అసత్యపు పునాదుల పైన అక్రమ కేసులు ఇప్పటిదాకా పెట్టిన ప్రభుత్వానికి ఈ తీర్పు ఒక గట్టి ఎదురు దెబ్బ అని చెప్పవచ్చు. హైకోర్టు తన తీర్పులో ఇచ్చిన మార్గదర్శకాలు చాలా స్పష్టంగా ఉన్నాయి. పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసే ముందు ఫిర్యాదుదారుడు స్వయంగా బాధితుడా కాదా అనేది నిర్ధారించుకోవాలి, మూడవ పక్షం చేసే ఫిర్యాదులు పరువు నష్టం కేసులలో చెల్లవు. ప్రాథమిక విచారణ లేకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేయకూడదు. అంతేకాకుండా, కేవలం రాజకీయ విమర్శలు లేదా కఠినమైన వ్యాఖ్యలను నేరంగా పరిగణించకూడదు. హింసను ప్రేరేపిస్తేనే అలాంటి కేసులు నమోదు చేయాలి. పరువు నష్టం అనేది నాన్–కాగ్నిజబుల్ నేరం కాబట్టి, నేరుగా ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా, ఫిర్యాదుదారుడు మెజిస్ట్రేట్‌ను సంప్రదించాలని హైకోర్టు సూచించింది. చివరగా, పోలీసులు అరెస్టు చేసేటప్పుడు ఆర్నేష్ కుమార్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని, రాజకీయ ప్రేరేపితమైన లేదా నిరాధారమైన ఫిర్యాదులను తిరస్కరించాలని ఆదేశించింది. బీఆర్ఎస్ పార్టీ ట్వీట్లను రీట్వీట్ చేసినందుకు గానూ సోషల్ మీడియా వారియర్ శశిధర్ గౌడ్, అలియాస్ నల్ల బాలుపై పోలీసులు అక్రమంగా నమోదు చేసిన మూడు కేసులను హైకోర్టు కొట్టివేసింది.

## కేసీ తండాలో విషాదం

### ఆడుకుంటూ వెళ్లి చెరువులో పడి ఇద్దరు బాలల మృతి

**రంగారెడ్డి, ఫిబ్రవరి 2 :** మహేశ్వరం మండల కేంద్రంలోని కేసీ తండాలో విషాదం చోటు చేసుకుంది. ఆడుకుంటున్న ఇద్దరు బాలురు కేసీ తండా సమీపంలోని కొత్వాల్ చెరువులో పడి ప్రాణాలు కోల్పోయారు. కేసీ తండాకు చెందిన జటావత్ రిషి, బద్రీనాథ్ అనే ఇద్దరు బాలురు ఆటలాడుకుంటూ చెరువు సమీపానికి వెళ్లారు. అక్కడ ప్రమాదవశాత్తు చెరువులో పడిపోయారు. వారి కుటుంబ సభ్యులు, స్థానికులు ఇచ్చిన సమాచారంతో వెంటనే పోలీసులు, రెస్క్యూ టీమ్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. చెరువులో గాలింపు చర్యలు చేపట్టిన బృందం కొద్దిసేపటికే ఇద్దరి మృతదేహాలను వెలికితీసింది. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ దుర్ఘటనతో కేసీ తండా ప్రాంతంలో విషాద ఛాయలు అలముకున్నాయి. చిన్నారుల మరణంతో తల్లిదండ్రులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయా రు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## బైక్‌పై పడ్డ జేసీబీ

### ఘటనలో బాలుడు దుర్మరణం

**వికారాబాద్, ఫిబ్రవరి 2 :** వికారాబాద్ జిల్లాలో పెను విషాదం చోటుచేసు కుంది. జేసీబీని తీసుకెళుతున్న ట్రక్కు.. బైక్‌పై బోల్తాపడిన ఘటనలో ఓ బాలుడు మరణించాడు. బాలుడి తండ్రి తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన పూర్తి వివరాల్లోకి వెళితే.. ధారూరు మండలం కొండాపూర్ కలాన్ నుంచి 8 ఏళ్ల రిత్విక్ తన తండ్రి లాలయ్యతో కలి సి బైక్‌పై వికారాబాద్ వెళుతున్నాడు. బైక్ వెనకాలే స్కూటీపై రిత్విక్ తల్లి మేఘన, చెల్లెలు ఫాలో అవుతున్నారు. వికారాబాద్ సమీపంలోని బుగ్గ రామేశ్వర ఆలయం మలుపులో ఊహించని విషాదం చోటుచేసు కుంది. జేసీబీని తీసుకెళుతున్న ట్రక్కు మలుపు వద్ద అదుపుతప్పి.. బైక్‌పై బోల్తా పడింది. దీంతో రిత్విక్ అక్కడికక్కడే చనిపోయాడు. లాల య్య కాలు విరిగింది. స్కూటీపై వెళ్తున్న తల్లీకూతుళ్లకు కూడా స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు వెంటనే స్పందిం చి.. హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ట్రక్కు డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమిక దర్యాప్తులో తెలిసింది. ట్రక్కు డ్రైవర్ తాగి ఉన్నాడన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రిత్విక్ మృతితో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## రేబిస్ వ్యాక్సిన్ వికటించి పాప మృతి

### విచారణ చేపడతామన్న ఆర్ఎంవో



**కామారెడ్డి, ఫిబ్రవరి 2 :** యాంటీ రేబిస్ వ్యాక్సిన్ వికటించి చిన్నారి మృతి చెందింది. ఈ ఘటన కామారెడ్డిలో చోటు చేసుకున్నది. చిన్నారి మృతి ఘటనపై విచారణ చేపడుతామని ఆర్ఎంవో సంతోష్ తెలిపారు. ఉదయం 11.30 గంటలకు దవాఖాన నుంచి బయటికి వెళ్లారని, ప్రైవేట్ దవాఖానకు సుమారు 2.30 గంటలకు వెళ్లారని ఈ మధ్యలో ఏమి జరిగిందో విచారణ చేసిన తర్వాత చెప్పగలమని ఆయన పేర్కొన్నారు. రెండు డోస్‌లు వేసినప్పుడు పాప బాగానే ఉన్నదని, మూడో డోస్ వేసినప్పుడు కూడా బాగానే ఉన్నదని తెలిపారు. విచారణ తరువాతే పూర్తి వివరాలు వెల్లడిస్తామని చెప్పారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి మండలం కొటాల్‌పల్లికి చెందిన అర్చన–రమేశ్ దంపతులు కామారెడ్డి లోని అయ్యప్ప నగర్‌కాలనీలో నివాసముంటున్నారు. వీరికి బాబు, పాప ఉన్నారు. జనవరి 25న ఇంటి ఎదుట ఆడుకుంటుండగా రెండున్నరేండ్ల క్రితిక్ సారాను కుక్క కరిచింది. కుటుంబ సభ్యులు వెంటనే కామారెడ్డి ప్రభుత్వ దవాఖాన తరలించగా, ఇంజెక్షన్ ఇచ్చారు. ఆదివారం మూడో డోస్ ఇప్పించడానికి చిన్నారిని జీజీహెచ్‌కు తీసుకొచ్చారు. డోస్ తీసుకోగానే చిన్నారి అపస్మారక స్థితికి చేరగా, వెంటనే ప్రైవేట్ దవాఖానకు తరలించగా అప్పటికే చిన్నారి మృతి చెందింది. వైద్యుల నిర్లక్ష్యంతోనే చిన్నారి మృతి చెందిందని కుటుంబ సభ్యులు, బంధువులు ఆగ్రహం వ్యక్తంచేస్తూ ఆందోళనకు దిగారు. దవాఖానలోని ఫర్నిచర్, అద్దాలను ధ్వంసం చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు అక్కడికి చేరుకొని బాధిత కుటుంబీకులకు నచ్చజెప్పినా వినిపించుకోకుండా సుమారు రెండున్నర గంటలపాటు ఆందోళన చేశారు.



## మేడారం జాతర విజయవంతం

- ఊహించిన దానికన్నా పెరిగిన భక్తుల రాక
- మంత్రి సీతక్క వెల్లడి

**ములుగు, ఫిబ్రవరి 2 :** మేడారం సమక్క – సారక్క అమ్మవార్ల మహాజాతర విజయవంతం అయిందని తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ(సీతక్క) పేర్కొన్నారు. జాతరకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. భక్తులకు చిన్న చిన్న అసౌక ర్యాలు కలిగినందుకు చింతిస్తున్నామన్నారు. వీవీఐపీల తాకిడి వల్లే ట్రాఫిక్ జామ్ అయిందని చెప్పుకొచ్చారు. సమ్మక్క – సారలమ్మ అమ్మవార్లతో తమకు భావోద్వేగ బంధం ఉందని మంత్రి సీతక్క ప్రస్తావించారు. అందుకే అన్ని జాగ్రత్తలు చేపట్టామని వివరించారు. జాతరకు వెళ్తే ఏదో జరుగుతుందని ఓ వర్గం ప్రచారం చేసిందని తెలిపా రు. జాతరను తక్కువచేసి చూపాలన్న కుటిల ప్రయత్నం చేశారని ధ్వజమెత్తారు. అయినప్పటికీ జాతరకు జనం తండోపతండాలుగా తరలివచ్చారని చెప్పుకొచ్చారు. మహా జాతర అనంతరం తాను పారిపోయినట్లు కొందరు తప్పు డు ప్రచారం చేశారని, తాను పారిపోయేరకం కాదని.. ప్రజల కోసం పంతం నెగ్గించుకునే వ్యక్తినని స్పష్టం చేశారామె. ఆదివాసీల అస్తిత్వం కోసం పరితపించే బిడ్డనని చెప్పారు.

## ఇంధన స్విచ్‌లో లోపం..? ఎయిరిండియా విమానం నిలిపివేత

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 :** ఎయిరిండియాకు చెందిన ఓ డ్రీమ్‌లైనర్ విమానంలోని ఇంధన నియంత్రణ స్విచ్‌లో లోపం తలెత్తినట్లు సమాచారం. పైలట్ ఫిర్యాదు మేరకు ఆ విమానాన్ని నిలిపేసినట్లు విమానయాన సంస్థ తెలిపింది. ఈ విషయాన్ని డీజీసీఏ దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించింది. ఈ బోయింగ్ 787–8 డ్రీమ్‌లైనర్ విమానం లండన్ నుంచి బయల్దేరి సోమవారం ఉదయం బెంగళూరు విమానాశ్రయంలో ల్యాండ్ అయినట్లు సంబంధిత వర్గాలు చెప్పాయి. "ఏఐ132 సర్వీసు బోయింగ్ విమానం ఇంధన నియంత్రణ స్విచ్‌లో లోపం ఉందని మా పైలట్లలో ఒకరు ఫిర్యాదు చేశారు. దీంతో ఆ విమానాన్ని నిలిపివేశాం. విమాన తయారీ సంస్థ నిపుణులతో తనిఖీలు చేయిస్తున్నాం. ఈ విషయాన్ని డీజీసీఏ (ఐ+జూ) దృష్టికీ తీసుకెళ్లాం. అక్కడి నుంచి వచ్చిన ఆదేశాల మేరకు.. ఎయిరిండియాకు చెందిన అన్ని బోయింగ్ 787 విమానాల్లో ఇంధన నియంత్రణ స్విచ్‌లను తనిఖీ చేశాం. ఎటువంటి సమస్యలూ గుర్తించలేదు" అని ఎయిరిండియా ఓ ప్రకటనలో తెలిపింది.

## 'ఐరోపా సైన్యం' ఏర్పాటు.. అత్యంత ప్రమాదకరం

### ఈయూ ఫారిన్ పాలసీ చీఫ్ కాజా కల్లాస్



**ఈయూ :** గ్రీన్‌లాండ్ విషయంలో ఇటీవల అమెరికా, ఐరోపా దేశాల మధ్య విభేదాలు తలెత్తాయి. ఈ పరిణామాల నేపథ్యంలో యురోపియన్ ఆర్మీ ఏర్పాటు అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. అయితే, దీన్ని ఈయూ ఫారిన్ పాలసీ చీఫ్ కాజా కల్లాస్ వ్యతిరేకించారు. ఐరోపా సైన్యం ఏర్పాటు చాలా ప్రమాదకరమని హెచ్చరించారు. "ఐరోపా సైన్యం అవసరమని చెప్పేవారు.. బహుశా ఈ విషయాన్ని ప్రాక్టికల్‌గా ఆలోచించి ఉండరు. యూరప్ దేశాలు ఇప్పటికే నాటోలో ఉన్న నేపథ్యంలో.. ఒక ప్రత్యేక సైన్యాన్ని సృష్టించలేరు. యుద్ధం వంటి సంక్షోభ సమయాల్లో 'ఎవరు ఎవరికి ఆదేశాలు జారీ చేస్తారు?' అనేది ముఖ్యమైన అంశం. ఒకవేళ నాటో, ఐరోపా సైన్యం రెండూ ఉంటే.. అప్పుడు పరిస్థితి గందరగోళంగా మారుతుంది. ఇది అత్యంత ప్రమాద కరం" అని నార్వేలో నిర్వహించిన ఓ భద్రతా సమావేశంలో కల్లాస్ వ్యాఖ్యానించారు. నార్వే ప్రధాని జోనాస్ సైతం యురోపియన్ ఆర్మీ అంశాన్ని వ్యతిరేకించారు. నాటో స్వతహాగా సంక్లిష్టమైనదని, అయినప్పటికీ.. పనిచేయగలదని తెలిపారు. అగ్రరాజ్యం మద్దతు లేకపోతే ఐరోపాకు రక్షణే లేదని ఇటీవల నాటో చీఫ్ మార్క్ రుట్టే హెచ్చరించిన విషయం తెలిసిందే.

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో విస్తృత తనిఖీలు

**మేడ్చల్, ఫిబ్రవరి 2 :** రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. యెల్లంపేట్, రావల్కోల్, రాజబొల్లారం తండా మున్సిపాలిటీ పరిధిలో విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు మేడ్చల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. ఇందులో భాగంగా మేడ్చల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, దుండిగల్ పోలీస్ సిబ్బంది, జోనల్ ఫోర్స్‌తో కలిసి రావల్కోల్ గ్రామ పరిధిలో వాహనాల తనిఖీలు, ఫుట్ ప్యాట్రోలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. అనుమానాస్పద కదలికలపై నిఘా ఉంచి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశామని పేర్కొన్నారు.ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడంతో పాటు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు విజిబుల్ పోలిసింగ్ చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## చెత్తకుప్పలో వ్యక్తి మృతదేహం లభ్యం

**కామారెడ్డి, ఫిబ్రవరి 2 :** కామారెడ్డిలో దారుణం చోటుచేసుకుంది. గుర్తుతెలియని వ్యక్తిని దుండగులు అతి కిరాతకంగా హతమార్చారు. పట్టణంలోని ఓ ప్రార్థనా మందిరం సమీపంలో ఉన్న చెత్తకుప్పలో మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని ముక్కలు చేసి సంచిలో పెట్టి అక్కడ పడేశారు. కాళ్లు, మొండెం అందులో ఉన్నాయి. కనిపించని తల, చేతుల కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. దుండగులు ఎక్కడో హత్య చేసి మృతదేహం సగభాగాన్ని ఇక్కడ పడేసినట్లు అనుమానిస్తున్నారు.

# మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలి

## డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు



**పఠాన్ చెరువు, రాజముద్ర న్యూస్:** వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించి ప్రజాపాలనకు బలమైన పునాది వేయాలని సంగారెడ్డి జిల్లా డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పర్సనల్ అన్నారు . ప్రజల సమస్యలను అర్థం చేసుకుని, అభివృద్ధి, సంక్షేమాన్ని సమతుల్యంగా ముందుకు తీసుకెళ్లగల ఏకైక పార్టీ కాంగ్రెస్ అని, పట్టణాల అభివృద్ధి, పారదర్శక పాలన, పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడు ప్రజల మధ్య ఉండి, కాంగ్రెస్ విధానాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని కోరారు.



# స్కూల్ తండాలో ఐమాక్స్ లైట్స్ ఏర్పాట్లు

**రామారెడ్డి, రాజముద్ర న్యూస్ :** మండలంలోని స్కూల్ తండా గ్రామపంచాయతీ లో ఐమాక్స్ లైట్లు సోమవారం రోజున 1,2 వార్డులో అమర్చడం జరిగింది, గ్రామ సర్పంచ్ బుచ్చిరెడ్డి, ఉప సర్పంచ్ రమేష్, వార్డ్ సభ్యులు, గ్రామ సెక్రెటరీ కరోబార్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా తలవంచే నాయకుడు కాదు కెసిఆర్

## మాజీ తెలంగాణ రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మల్లెపల్లి సోమిరెడ్డి



**పఠాన్ చెరువు,రాజముద్ర న్యూస్ :** సిట్ విచారణ అనంతరం తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు తో, మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు మల్లెపల్లి సోమిరెడ్డి. ఈ సందర్భంగా సోమిరెడ్డి రాజముద్ర న్యూస్ తో మాట్లాడుతూ, సిట్ విచారణలో భాగంగా ఎన్ని ప్రశ్నలు, ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా ఆయనలో అదే ఆత్మవిశ్వాసం, అదే నిలకడ,ఆయన లాగానే బీఆర్ఎస్ కార్యకర్తలు కూడా అచంచలంగా నిలబడటం సంతోషాన్నిచ్చిందని, కేసీఆర్ అంటే పేరు కాదు, తెలంగాణలో పుట్టిన పోరు.అని సోమిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ సర్కార్ కేసీఆర్ ను ఎన్ని రకాలుగా ఇబ్బంది పెట్టాలో ఆలోచించడమే సరిపోయింది కానీ రాష్ట్ర అభివృద్ధిలో కాంగ్రెస్ సర్కార్ విఫలమైందని సోమిరెడ్డి విమర్శించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ లబ్ధి పొందాలనే దురాలోచనతోనే ఈ విధంగా బి ఆర్ ఎస్ నాయకులపై తప్పుడు ఆరోపణలు చేస్తూ కాలయాపన చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కక్ష సాధింపు చర్యలను తెలంగాణ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రభుత్వం పట్ల తీవ్ర వ్యతిరేకతలు ఎదురవుతున్నాయని, రాబోయే మున్సిపల్ ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ అఖండ విజయం సాధించబో తుందని, ఈ విషయాలు అన్నీ తెలుసు కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం బి.ఆర్.ఎస్ నాయకుల పై సీట్ లాంటి విచారణలు చేస్తూ ప్రజలను డైవర్షన్ చేస్తుందని సోమిరెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.



# సర్పంచులను సన్మానించిన ఎంపీడీఓ రాములు నాయక్

**ఆత్మకూర్ ఎం రాజముద్ర న్యూస్ :** ఆత్మకూర్( ఎం). ఎంపీడీఓ కార్యాలయం లో నూతన సర్పంచులకు ఎంపీడీఓ రాములు నాయక్ పరిచయ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రాములు నాయక్ మాట్లాడుతూ గ్రామలకు వచ్చే నిధులతో గ్రామ అభివృద్ధికి కేటాయించాలని దుర్వినియోగం చేయొద్దు అని అన్నారు అనంతరం అన్ని గ్రామాల సర్పంచులను ఒకరికొకరిని పరిచయం చేయించారు. అనంతరం సర్పంచ్లను ఘనంగా సన్మానించిన ఎంపీడీఓ రాములు నాయక్. ఈ కార్యక్రమం లో అధికారులు సర్పంచులు యెర్ర సోమిరెడ్డి నాగుల సత్యనారాయణ యాదవ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి ఎరుకల యతీశ్వర్ చిన్నం బీరప్ప కట్టకోల శ్రీహరి నరాముల రామలింగయ్య ఇంద్రాల అంజయ్య బండ శ్రీను సోలిపురం ఎల్లారెడ్డి సరగాండ్ల చంద్రయ్య కొంగరి యాదగిరి బీసు ధనలక్ష్మి గడ్డం ముత్తమ్మ కోసన లక్ష్మమ్మ కట్టేకోల సుశీల తండ మంజుల సంఘపాక శ్రీవాణి అంబోజు ధనమ్మ సుంకరి మంజుల సుధగాని కళావతి పన్నాల వనజ దయ్యాల మాధవి తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఉపాధి హామీ పథకం కార్డుల పంపిణీ

**దమ్మపేట, ఫిబ్రవరి 02:** మండల కేంద్రం లోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (వీబీజీ రామ్‌జీ) నూతన జాబ్ కార్డులను ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు దమ్మపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, వైస్ సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి కళ్ళెం సంజీవరెడ్డి, పాలకవర్గ సభ్యులతో కలిసి పంచాయతీ పరిధిలో గల లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, బద్దె వెంకటలీల రాంబాబు, లబ్ధిదారులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కరాటేలో గోల్డ్ మెడల్స్ సాధించిన బొర్రా సాత్విక, సుశాంత్



**దమ్మపేట, ఫిబ్రవరి 02:** నాగుపల్లి గ్రామవాసి, ఖమ్మం అసిస్టెంట్ లైన్మెన్ గా పనిచేస్తున్న బొర్రా ప్రసాద్, మహాలక్ష్మి దంపతులకు 12 సంవత్సరాల వయస్సు గల బొర్రా సాత్విక 6వ తరగతి చదువుతున్న కుమార్తె, 10 సంవత్సరాలు వయస్సు గల బొర్రా సుశాంత్ అనే ఐదోవ తరగతి చదువుతున్న కుమారుడు కలరు. వీరు ఇరువురు ఖమ్మం బిబిఎం హై స్కూల్ లో చదువుతూ అతి చిన్న వయస్సులోనే కరాటేలో ఉత్తమ ప్రతిభ చూపుతున్నారు. ఫిబ్రవరి 1వ తేదీన వరంగల్ లో పోచమ్మ గుడి వద్ద ఫంక్షన్ హల్ లో నిర్వహించిన సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్ షిప్ లో ఇద్దరు పిల్లలు బాలుర, బాలికల విభాగాలలో గోల్డ్ మెడల్ లు సాధించారు. జనవరి 4వ తేదీ ఖమ్మంలో న్యూ విజన్ స్కూల్ లో నిర్వహించిన సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్షిప్ లో ఇద్దరూ గోల్డ్ మెడల్ లు సాధించారు. 2025వ సం. ఫిబ్రవరి 02వ తేదీన ఖమ్మం వర్తక సంఘం భవనంలో, ఆగష్టు 03 వ తేదీ ఎం.బి గార్డెన్ లో నిర్వహించిన పోటీలలో కూడా గోల్డ్ మెడల్ లు, ట్రోఫీలు, సర్టిఫికెట్ లు పొందిన అక్క, తమ్ముడు లకు కరాటే పోటీలలో విజయం సాధిస్తున్న తీరుకు పాఠశాల యాజమాన్యం కాంతారావు, కరాటే కోచింగ్ సి. హెచ్ రమేష్, నాగుపల్లి గ్రామ సర్పంచ్ శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు కందిమళ్ళ లక్ష్మీనారాయణ, సర్వేశ్వరరావు, దేశిరెడ్డి శ్రీనివాసరెడ్డి సాత్విక, సుశాంత్ లకు ప్రశంసలు తెలిపారు.




# నిశ్శబ్ద యుద్ధం!

- ఎదురుగా కాదు.. వెనుక నుంచి దెబ్బ
- పార్టీల పేర్లు వేరైనా ఆట ఒక్కటే
- మునిసిపాలిటీ పోరులో కొత్త వ్యూహాలు
- అశ్వారావుపేటలో ఉత్కంఠ చర్చలు



**అశ్వారావుపేట, ఫిబ్రవరి 02:** రాజకీయాలంటేనే ఎత్తుకు పై ఎత్తులు. అధికార పోరాటంలో నేరుగా ఎదురెళ్లే రాజకీయాలు తగ్గిపోయి, తెరచాటు రాజకీయాలే ప్రధాన ఆయుధంగా మారుతున్నాయనే చర్చలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. ఎదురు నిలబడి యుద్ధం చేయడం కంటే, పక్కనుండి సైలెంట్‌గా దెబ్బ కొట్టడమే సులభమన్న భావన నేటి రాజకీయాల్లో బలపడుతున్నట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. మన నీడనే మనమే నరుక్కునే పరిస్థితులు ఏర్పడుతున్న ఈ రోజుల్లో, ఒకే వేదికపై కనిపిస్తూ... తెరవెనుక మాత్రం వేర్వేరు వ్యూహాలతో కదులుతున్న రాజకీయ నేతల తీరుపై ప్రజల్లో అనేక అనుమానాలు మొదలయ్యాయి. ఎవరి సామాజిక వర్గాలను వారు బలోపేతం చేసుకుంటూ, ఎవరి ఎజెండాలను వారు అమలు చేస్తూ, పరస్పర ఎదుగుదల్ని అడ్డుకునే దిశగా వ్యూహాలు రచిస్తున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా అశ్వారావుపేట పట్టణంలో జరుగుతున్న మొట్టమొదటి మునిసిపాలిటీ ఎన్నికల పోరు, ఈ తెరచాటు రాజకీయాలకు కేంద్రబిందువుగా మారింది. ప్రధాన పార్టీల మధ్య పొత్తుల సమీకరణలను చిత్తు చేసేలా కొందరు నేతలు వెనుకపాటు రాజకీయాలకు తెరలేపుతున్నారని, పేట వ్యాప్తంగా మాత్రమే కాదు... మండల వ్యాప్తంగా కూడా ప్రజలు చర్చించుకుంటున్నారు. పార్టీలు వేరైనా, ఆడుతున్న ఆట మాత్రం ఒక్కటేననే అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. ఒకే గూటి పక్షుల్లా కనిపిస్తున్న రాజకీయ నేతలే, ఎదుగుదలను జీర్ణించుకోలేక ఏకపక్షంగా దెబ్బతీయడానికి సిద్ధమవుతున్నారనే ఆరోపణలు రాజకీయ మేధావులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, పత్రికా వర్గాల్లో చర్చకు వస్తున్నాయి. అధికారమే లక్ష్యంగా, వ్యూహమే ఆయుధంగా, నిశ్శబ్దంగా రాజకీయ యుద్ధానికి సిద్ధమవుతున్న తీరుపై ప్రజల్లో ఉత్కంఠ నెలకొంది. ఏదిఏమైనా... అశ్వారావుపేట పట్టణం మొత్తం ఇప్పుడు తెరచాటు రాజకీయాల హోరుతో మరిగిపోతోంది. సైలెంట్ రాజకీయాలతో సాగుతున్న ఈ యుద్ధంలో, చివరికి ఎవరి వ్యూహం గెలుస్తుందో... ఎవరి ఆట బట్టబయలవుతుం దో కాలమే తేల్చాల్సి ఉంది. నిశ్శబ్దంగా సాగుతున్న ఈ యుద్ధం జయమా, పరాజయమా అన్నది వేచి చూడాల్సిందే.

# శివరాత్రి సన్నాహక సమీక్షా సమావేశం రసాభాస

- ఈఓ శ్రీకాంత్ వ్యవహార శైలి పై గ్రామస్తుల ఆగ్రహం
- ఎండోమెంట్,విజిలెన్స్‌కి ఫిర్యాదుకి రంగం సిద్ధం



**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** కూసుమంచి మండల కేంద్రంలోని పురాతన కాకతీయ కళావిపంచి శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఉదయం నిర్వహించిన మహాశివరాత్రి సన్నాహక సమీక్షా సమావేశం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. ఆలయ కార్యనిర్వాహణ అధికారి (ఈఓ) శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామ ప్రజలు,ఆలయ వ్యవహారాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు గతంలో ఏకగ్రీవంగా తీర్మానం చేసిన అర్చకులను పక్కనపెట్టి,నోటిఫికేషన్ లేకుండా తమకు అనుకూలమైన వారిని అర్చకులుగా నియమించారని గ్రామస్తులు ఈఓపై ఆక్షేపణ తెలిపారు. ఇదే అంశంపై ఈఓను ప్రశ్నించగా, శివాలయాలలో జంగములుగా ఉన్న అర్చకులపై బయటి వ్యక్తి అనుచిత వ్యాఖ్యలు చేసినట్లుగా సమాచారం. తిరుమల తిరుపతి దేవస్థానం సహా రాష్ట్రవ్యాప్తంగా అనేక ఆలయాల్లో అన్ని కులాల వారికి వేద అధ్యయనం చేయించి అర్చకులుగా నియమిస్తున్న తరుణంలో కూసుమంచి రామలింగేశ్వర స్వామి ఆలయంలో మాత్రం ఈ నిబంధనలు అమలు కావడం లేదని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామస్తులు సంతకాల సేకరణ చేసి అందజేసినప్పటికీ, వాటిని పరిగణనలోకి తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా నాయకులు,స్థానిక వార్డు సభ్యులు గుండా ఉపేందర్ రెడ్డి ఆలయానికి చెందిన బంగారం, వెండి వివరాలను ప్రశ్నించగా, తొలుత బంగారం లేదని, వెండి మాత్రమే ఉందని ఈఓ సమాధానం ఇచ్చారు. అనంతరం కొద్దిసేపటికే బంగారు ఉంగరం ఉందని చెప్పడంతో సమావేశంలో ఈఓ వ్యవహార శైలి పట్ల పలు అనుమానాలు వ్యక్తం అయ్యాయి. ఈ నేపథ్యంలో ఈఓ గా విధులు నిర్వహించడంలో శ్రీకాంత్ విఫలమయ్యారని తెలిపారు. అదే విధంగా కొన్ని సంవత్సరాలుగా కార్తీక మాసం, పండుగ పర్వదినాల్లో బెలిగిని ప్రదీప్ కుమార్ అర్చక సేవలు అందిస్తున్నారని గ్రామస్తులు గుర్తు చేశారు. ఇదిలా ఉండగా ఈఓ పాలనలో అనేక అక్రమాలు చోటు చేసుకున్నాయని ఆరోపిస్తూ ఎండోమెంట్,విజిలెన్స్ అధికారులకి ఫిర్యాదు చేయనున్నట్లుగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రవి కుమార్, ఎంపీడీఓ జస్వంత్ కుమార్,ఆలయ పునర్జీవకర్త, రిటైర్డ్ ఏసిపి సాధు వీర ప్రతాప్ రెడ్డి,మాజీ సర్పంచ్ చెన్న మోహన్, గుండా దామోదర్ రెడ్డి, ఉప సర్పంచ్ చెన్ను వెంకటరమణ,పంచాయితీ పాలకవర్గం, వార్డు సభ్యులు,గ్రామస్తులు,ఆలయ సిబ్బంది,అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.



# బెదిరింపులకు భయపడం లేదు

- అభివృద్ధికి ఓటు వేయండి
- పోలీస్ దౌర్జన్యానికి హెచ్చరిక
- కాంగ్రెస్ భయాలు ఎదుర్కొంటాం

**అశ్వారావుపేట, ఫిబ్రవరి 02 :** అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జ్ ఉప్పల వెంకటరమణ మీడియా సమావేశంలో ప్రసంగించారు. మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థి కాసాని నాగ పద్మ ఇంటివద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రజలకు ఆకట్టుకునే ధైర్యవంతమైన వ్యాఖ్యలు చేశారు. వారు చెప్పారు, "మున్సిపాలిటీ చేసినది బి ఆర్ ఎస్, తీసుకొచ్చింది బిఆర్ఎస్ పార్టీని కేసీఆర్ నాయకత్వంలో, ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇచ్చిన జీవో ప్రకారం. అలాంటి అభివృద్ధిని ప్రజలకు చూపిస్తూ, మేము కారు గుర్తుకు ఓటు వేసి బి ఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చాము." సమావేశంలో రాజకీయ బెదిరింపులు, పోలీస్ ప్రవర్తనపై కఠిన హెచ్చరికలు చేశారు. "మా వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థులను భయపెడుతూ ప్రభుత్వం వైపు రాజకీయ ప్రయోజనాలు పొందడం సరైనది కాదు. రాజకీయ ప్రలోభాలు, భయభ్రాంతుల ద్వారా అధికారులను అడ్డుకోవడం చేయరాదు. మేము ధైర్యంగా ఎదుర్కొంటాం, శాంతియుత వాతావరణంలో మున్సిపాలిటీ ఎన్నికలు జరగాలి," అని పేర్కొన్నారు. అంతేకాక, "కేసీఆర్ ప్రభుత్వం పేట మండలానికి అనేక అభివృద్ధి కార్యక్రమాలను తీసుకురాగలిగింది. పేట పట్టణానికి కూడా పెద్ద ఎత్తున నిధులు కేటాయించి, అభివృద్ధి చూపించాం. అధికార పార్టీ బెదిరింపులకు మేము భయపడం లేదు," అని స్పష్టంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ అగ్ర నేతలు, కార్యకర్తలు పాల్గొని తమ మద్దతును వ్యక్తం చేశారు.



# పెరిగిన ఆయిల్ ఫామ్ గెలలు ధర

**దమ్మపేట, జనవరి 02:** పామాయిల్ గెలలధర స్వల్పంగా పెరిగింది. డిసెంబర్ నెల టన్ను గెలల ధర 19694లు ఉండగా జనవరిలో 20456 లు ప్రకటించిన తెలంగాణ ఆయిల్ ఫెడ్, దీంతో టన్ను పామాయిల్ గెలలపై 762 పెరిగినట్లయింది.



# పూర్వ విద్యార్థుల నూతన కమిటీ ఎన్నిక

**ఆత్మకూర్ (ఎం).రాజముద్ర న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్( ఎం). మండల కేంద్రంలో పూర్వ విద్యార్థుల ఆధ్వర్యం లో మిత్రులు సమావేశమై నూతన కమిటీ ఎన్నిక జరిగింది.., ప్రెసిడెంట్ గా దేవిరెడ్డి రాంరెడ్డి, జనరల్ సెక్రటరీ లోడి. రవికుమార్, కోశాధికారి గా. బండారి గోవర్ధన్,వైస్ ప్రెసిడెంట్లుగా. బోట్ల జ్యోతి,పెద్దగని రమేష్,మిర్యాల గణేష్ జాయింట్ సెక్రటరీలుగా లోడి. శ్రీలత, పంజాల. పరుశురాం, శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ. మామిడి బాగా రెడ్డి,శారద, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ గా .రాజు,సరిత, సుకన్య, శంకర చారి గారు ఎన్నికైనారు , గౌరవ అధ్యక్షులుగా పి. జలంధర్ రెడ్డి ,జంగా నరేందర్ యాదవ్ ఉన్నారు ,ఈ కార్యక్రమంలో తోటి మిత్రులందరు పాల్గొనడం జరిగింది, అలాగే ఆర్థికంగా వెనుకబడిన తోటి మిత్రులకు 60,000/- ఆర్థికంగా సహాయం చేయడం జరిగింది.



# అధైర్య పడొద్దు అండగా ఉంటాం

- జూపెడ సర్పంచ్ వనవాసం నరేందర్ రెడ్డి
- దోనేపల్లి వెంకన్న కుటుంబానికి 66 వేలు వితరణ

**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** నిరుపేద కుటుంబానికి అండగా నిలిచేందుకు పంచాయితీ పాలకవర్గం,గ్రామ దాతలు ముందుకు వచ్చి ఆదర్శంగా నిలిచారు. తిరుమలాయపాలెం మండలంలోని జూపెడ గ్రామానికి చెందిన దోనేపల్లి వెంకన్న(ముత్తయ్య కుమారుడు) గత నెల 27 వ తారీఖున వారి నివాసంలో మరణించారు. గ్రామ సర్పంచ్ వనవాసం నరేందర్ రెడ్డి,పాలకవర్గం సోమవారం వెంకన్న నివాసాన్ని సందర్శించి,ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సర్పంచ్ నరేందర్ రెడ్డి,దాతల నుండి సేకరించిన రూ 66 వేల రూపాయలను,పావు క్వింటా బియ్యాన్ని వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ వెంకన్న కుటుంబ సభ్యులు అధైర్య పడొద్దని,కష్టకాలంలో అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు,దాతలు ఇందుర్తి మల్లారెడ్డి,తిప్పారెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మండాది నరేందర్,బొల్లికొండ నరేష్,తిప్పారెడ్డి మల్లారెడ్డ,విష్ణు,సైదులు,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## చైనాలో నలుగురికి మరణశిక్ష



**చైనా :** చైనాలో మరో నలుగురికి మరణశిక్ష అమలైంది. మయన్మార్ కేంద్రంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న గ్యాంగ్‌ల్లోని సభ్యులకు ఈ శిక్షను అమలుచేసినట్లు షెంజెన్ ఇంటర్మీడియెట్ పీపుల్స్ కోర్టు వెల్లడించింది. హత్యలు, టెలికాం మోసం, డ్రగ్ ట్రాఫికింగ్‌తో పాటు ఆరుగురు చైనీయుల మరణానికి కారణమైనట్లు తేలడంతో గతేడాది కోర్టు ఈ శిక్ష విధించింది. ఆన్‌లైన్ మోసాలతోపాటు వివిధ కేసులు ఎదుర్కొంటున్న గ్యాంగ్‌లపై చైనా కొంతకాలంగా తీవ్ర చర్యలు తీసుకుంటోంది. ఇందులోభాగంగా మయన్మార్‌కు చెందిన 11 మంది సభ్యుల నేర ముఠాకు మరణశిక్షను అమలుచేసినట్లు ఇటీవల స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. రూ.వేల కోట్ల కుంభకోణాలు, జూద కార్యకలాపాలకు పాల్పడుతున్న ఈ మాఫియా.. వారివద్ద పనిచేస్తూ తప్పించుకునేందుకు ప్రయత్నించిన 14 మంది చైనీయుల ప్రాణాలు తీసిందనే ఆరోపణలొచ్చాయి. ఈక్రమంలోనే ఆ ముఠాలో సభ్యులైన నలుగురికి ఈ శిక్ష అమలైన విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. అయితే దీనిని ఎప్పుడు అమలుచేశారన్నది మాత్రం తెలియరాలేదు. కాగా.. ఉత్తర మయన్మార్‌లో ఇంటర్నెట్ స్కాములు, వ్యభిచారం, మాదక ద్రవ్యాల రవాణాలో కొన్ని కుటుంబాలు ఆరితేరాయి. వీరి బాధితులు చైనాకు మాత్రమే పరిమితం కాలేదు. దాంతోపాటు అమెరికా, ఇతర దేశాలు మయన్మార్‌పై ఒత్తిడి తీసుకువచ్చాయి. ఈ కేసుల్లో దోషులుగా తేలినవారికి తీవ్ర స్థాయిలో శిక్షలు అమలవుతున్నాయి.



## ట్రంప్ సంస్థకు కనకవర్షం

### అధ్యక్షుడి కుటుంబంతో స్పైషేక్ డీల్

**యూఎస్ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ క్రిప్టో కరెన్సీకి ప్రాధాన్యం ఇస్తున్న సంగతి తెలిసిందే ఆయన రెండోసారి బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆ కరెన్సీ విలువ దూసుకెళ్లింది కూడా. ఆ వ్యాపారంలో ట్రంప్ కుటుంబానికి కనకవర్షం కురుస్తోంది. ఇప్పటికే పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్‌తో డీల్ కుదుర్చుకోగా.. యూఏఈతో జరిగిన ఒప్పందం గురించి తాజాగా వెల్లడైంది. సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. 2025లో ట్రంప్ ప్రమాణస్వీకారానికి ముందు వరల్డ్ లిబర్టీ ఫైనాన్షియల్ సంస్థతో యూఏఈలోని అబుదాబీ రాజ కుటుంబానికి చెందిన షేక్ తహనూన్ బిన్ జయేద్ అల్ నహ్యాన్ ప్రతినిధులు ఒప్పందం చేసుకున్నారు. 500 మిలియన్ డాలర్లతో 49శాతం వాటా కొనుగోలు చేశారని ఆ కథనాలు వెల్లడించాయి. కొనుగోలుదారులు సగం ముందస్తుగా చెల్లిస్తారు. అందులో ట్రంప్ కుటుంబసభ్యులకు 187 మిలియన్లు వెళ్తాయి. ఈ డీల్‌పై అధ్యక్షుడి కుమారుడు ఎరిక్ ట్రంప్ కూడా సంతకం చేశారు. ఈ ఒప్పందం కారణంగా అమెరికా నుంచి యూఏఈకి ఏఐ హార్డ్‌వేర్ అందనుంది. అంతకు ముందు జోబైడెన్ హయాంలో దీనికోసం ప్రయత్నించినా వీలుకాలేదు. స్పైషేక్‌గా పేరుపొందిన షేక్ తహనూన్.. యూఏఈ అధ్యక్షుడి సోదరుడు. అలాగే జాతీయ భద్రతా సలహాదారు. ప్రభుత్వానికి చెందిన వెల్త్‌ఫండ్‌కు అధిపతి కూడా. ట్రంప్ కుమారులు ఎరిక్, డొనాల్డ్ జూనియర్, అల్లుడు జేరెడ్ కుష్నర్‌లు కలిసి 2024లో వరల్డ్ లిబర్టీ ఫైనాన్షియల్ సంస్థను ప్రారంభించారు. దీంతోపాటు ఎరిక్, డొనాల్డ్ జూనియర్‌లు అమెరికన్ బిట్ కాయిన్ ఇన్‌కార్పొరేటెడ్ పేరిట ఓ బిట్‌కాయిన్ మైనింగ్ కంపెనీని ఏర్పాటుచేశారు. వరల్డ్ లిబర్టీ ఫైనాన్షియల్ గత ఏడాది ఏప్రిల్‌లో పాక్‌కు వచ్చి ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్ సమక్షంలో 'పాకిస్థాన్ క్రిప్టో కౌన్సిల్'తో ఒప్పందం చేసుకొన్నారు.



## పాక్ దళాలపై దాడి

### మహిళా ఆత్మాహుతి బాంబర్ల పనే..

**బలోచిస్థాన్ :** పాకిస్థాన్‌లోని బలోచిస్థాన్ ప్రావిన్సులో ఉన్న 12 వేర్వేరు ప్రాంతాల్లో పెద్దఎత్తున జరుగుతోన్న దాడులకు బాధ్యత వహిస్తూ.. బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ ప్రకటన వెలువరించింది. పాక్ దళాలపై దాడి చేసింది తమ విభాగానికి చెందిన ఇద్దరు మహిళా ఆత్మాహుతి బాంబర్లేనని వెల్లడించింది. వీరిలో 24 ఏళ్ల ఆసిఫా మెంగల్ అనే యువతి చేసిన దాడిలో పాక్ సిబ్బంది సహా 50 మంది మృతి చెందినట్లు తెలిపింది. మరో ఆత్మాహుతి బాంబర్ దాడిలోనూ అనేకమంది ప్రాణాలు కోల్పోయినట్లు పేర్కొంది. అయితే ఆ బాంబర్ పేరును మాత్రం వెల్లడించలేదు. బలోచిస్థాన్ అంతటా భద్రతా దళాలను లక్ష్యంగా చేసుకొని 'హీరోఫ్' పేరుతో రెండో దశ ఆపరేషన్‌ను ప్రారంభించనున్నట్లు బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ ఆదివారం పేర్కొంది. ఈ విషయంపై పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ.. ఆత్మాహుతి దాడుల్లో ఇద్దరు మహిళా నేరస్థులు పాల్గొన్నట్లు గుర్తించామన్నారు. ఈ దాడులపై బలోచిస్థాన్ ముఖ్యమంత్రి సర్ఫరాజ్ బుగతీ స్పందించారు. పాకిస్థాన్ భద్రతా దళాలు 40 గంటలుగా ఉగ్రవాద ఏరివేత చర్యలు కొనసాగిస్తున్నాయని.. ఇందులోభాగంగా ఇప్పటివరకు 190 మందికి పైగా వేర్పాటువాదులను మట్టుబెట్టాయని వెల్లడించారు. స్థానిక పౌరుల వేషధారణలో ఉన్న బలోచ్ రెబల్స్ పాఠశాలలు, బ్యాంకులు, మార్కెట్లు, ఆసుపత్రులలోకి ప్రవేశించి కాల్పులకు తెగబడుతున్నారని పాక్ మిలిటరీ తెలిపింది. ఏదైనా నగరం లేదా వ్యూహాత్మక స్థావరాన్ని స్వాధీనం చేసుకోవడానికి బలోచ్ రెబల్స్ ప్రయత్నాలు చేస్తున్నారని.. అయితే వాటిని తమ దళాలు సమర్థవంతంగా తిప్పికొడుతున్నాయని పేర్కొంది.

# భారత్‌పై మస్క్ పోస్ట్

### రాహుల్ గాంధీకి చురకలు



**న్యూఢిల్లీ :** ప్రపంచ వృద్ధికి భారత్ చోదక శక్తిగా ఉందంటూ ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ పెట్టిన పోస్ట్‌పై కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. ప్రపంచ జీడీపీ వృద్ధి రేటులో భారత్.. అమెరికా కంటే ముందున్నట్లు మస్క్ షేర్ చేసిన గణాంకాలను ఆమె ఉదహరించారు. ప్రపంచ జీడీపీ వృద్ధి రేటులో చైనా 26 శాతం వాటాను అందిస్తుండగా.. భారత్ 17 శాతం వాటాను, అమెరికా 9.9 శాతం వాటాను కలిగిఉందన్నారు. 43 శాతం వృద్ధి రేటు చైనా, ఇండియా ఆర్థిక వ్యవస్థల నుంచే వస్తోందని పేర్కొన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతుందనడానికి ఇదో చక్కటి ఉదాహరణ అని వివరించారు. ఓవైపు భారత్ వేగంగా అభివృద్ధి చెందుతుంటే ప్రతిపక్ష నేతలు మాత్రం దేశ ఆర్థిక పరిస్థితులపై విదేశాల్లో తప్పుడు ప్రచారాలు, ప్రకటనలు చేస్తున్నారని నిర్మలా సీతారామన్ రాహుల్ గాంధీని దుయ్యబట్టారు. త్వరలో చైనాను కూడా దాటి మరింత ముందుకువెళ్లడానికి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

**భారత్‌ను తక్కువ చేసి.. మాట్లాడొద్దు: కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు**

విదేశీ పర్యటనల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్‌ను కించపరిచేలా మాట్లాడతారని.. అది ఏమాత్రం సరైన చర్య కాదని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ప్రతిపక్ష నేతకు చురకలు అంటించారు. భారత్‌ది మృత ఆర్థిక వ్యవస్థ అని గతంలో రాహుల్ చేసిన విమర్శలను ఆయన ప్రస్తావించారు. తాను సాధారణంగా విదేశీయులు చేసే పోస్టులపై స్పందించనని.. కానీ ఓ బాధ్యత గల పౌరుడి స్థానంలో ఉండి.. దేశాన్ని ఇతరుల ముందు తక్కువ చేసి మాట్లాడొద్దని రాహుల్‌కు తెలిపేందుకే మస్క్ పోస్టుపై స్పందిస్తున్నట్లు తెలిపారు.

# దలైలామాకు 'గ్రామీ'

### తీవ్రంగా ఖండించిన చైనా



**చైనా :** టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామాకు గ్రామీ అవార్డు ఇవ్వడాన్ని చైనా తీవ్రంగా ఖండించింది. ఆయన ఈ గుర్తింపును ఉపయోగించుకుని చైనా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటాన్ని వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొంది. బెస్ట్ ఆడియో బుక్, నెరేషన్ అండ్ స్టోరీటెల్లింగ్ రికార్డింగ్ జాబితాలో దలైలామా ఈ అవార్డును సొంతం చేసుకున్నారు. 90 ఏళ్ల వయసులో తొలి గ్రామీ అవార్డును అందుకుని అందరి దృష్టినీ ఆకర్షించారు. ఈ వ్యవహారంపై చైనా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి లిన్ జియాన్ ఓ మీడియా సమావేశంలో స్పందించారు. ఆయన పూర్తిగా ఆధ్యాత్మికపరమైన వ్యక్తి కాదని ఆరోపించారు. మతం ముసుగులో చైనా వ్యతిరేక వేర్పాటువాద కార్యకలాపాలకు పాల్పడుతున్న రాజకీయ ప్రవాసి అని పేర్కొన్నారు. సంబంధిత పక్షాలు ఈ అవార్డును బీజింగ్ వ్యతిరేక కార్యకలా పాలకు ఒక సాధనంగా ఉపయోగించడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. ఈ అవార్డును వ్యక్తిగత విజయంగా చూడటం లేదని దలైలామా అన్నారు. "శాంతి, కరుణ, పర్యావరణంపై శ్రద్ధ, మానవత్వం అనేవి మానవాళి శ్రేయస్సుకు అవసరం. గ్రామీ గుర్తింపు ఈ సందేశాలను మరింత విస్తృతంగా వ్యాప్తి చేయడంలో సహాయపడుతుందని విశ్వసిస్తున్నాను" అని తెలిపారు.

## 'చీర'పై చర్చ.. ఇదే ప్రశ్న

# వారినెందుకు అడగరు?

### నిర్మలా సీతారామన్



**న్యూఢిల్లీ :** ఏటా బడ్జెట్ వేళ ఆర్థిక కేటాయింపుల పైనే కాకుండా.. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ధరించే చీరల పైనా అందరి దృష్టి ఉంటుంది. దేశ సంస్కృతీ సంప్రదాయాల్ని ప్రతిబింబించేలా ఆమె ఎంచుకునే చీరల పైనా చర్చలు జరుగుతాయి. ప్రతి ఏడాది బడ్జెట్ సమయంలో తన చీరలపై జరుగుతోన్న చర్చలపై ఆర్థికమంత్రి అసహనం వ్యక్తంచేశారు. ప్రతి సంవత్సరం బడ్జెట్ రోజు నేను ఏం ధరించబోతున్నాననే ప్రశ్నలు తనకు ఒత్తిడిగా మారుతున్నాయన్నారు. 'ఎందుకు ఇలా ప్రశ్నలతో వేధిస్తున్నారు? ఒకవేళ బడ్జెట్ ప్రవేశపెట్టేది పురుష మంత్రులైతే వారిని కూడా ఇలాగే వారి దుస్తుల గురించి అడిగేవారా? నేను ధరించే చీరను కూడా బడ్జెట్‌లో ఒక అంశంలా మార్చేస్తున్నారు' అంటూ సీతారామన్ అసహనం వ్యక్తంచేశారు. బడ్జెట్‌లో ఉన్న అంశాలు ఏమిటి అనే విషయాలను తెలుసుకోవడంపై ప్రజలు దృష్టి పెట్టాలని.. తన చీరలపై కాదని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. ఇటువంటి అనవసర విషయాల గురించి ఆలోచించడం వల్ల ముఖ్యమైన విషయాలపై పట్టు కోల్పోతామన్నారు. కాగా ఆదివారం ప్రవేశపెట్టిన బడ్జెట్ వేళ ఆమె కాంచీపురం చీరలో కన్పించారు. బంగారు, కాఫీ వర్ణం అంచుతో ఉన్న మెజెంటా రంగు చీర, గోల్డెన్ కలర్ బ్లౌజ్, శాలువాతో కన్పించారు. అది తమిళనాడు నేపథ్యం ఉన్న చీర. కొన్ని నెలల్లో ఆ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ.. ఆమె కాంచీపురం చీరను ఎంచుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. దీనిపై నెట్టింట చర్చ జరుగుతోన్న సమయంలో నిర్మలా సీతారామన్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం

### పక్క కార్లలోని మహిళలకు

## ఆకతాయిల ఫ్లయింగ్ కిస్‌లు

**నోయిడా :** తమ పక్కన వాహనాల్లో వెళ్తున్న మహిళలను వేధించిన ఆకతాయిలు అడ్డంగా బుక్ అయ్యారు. ఆ వీడియో వైరల్ కావడంతో జైలుపాలయ్యారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని నోయిడాలో నడిరోడ్డుపై ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ వీడియోలో రెడ్ కలర్ కారులో వెళ్తున్న ఓ వ్యక్తి పక్క కారులో ఉన్న మహిళ పైకి ఫ్లయింగ్ కిస్‌లు ఇచ్చినట్లు సైగ చేశాడు. అక్కడితో ఆగకుండా అసభ్య సంజ్ఞలు చేశాడు. వెనక సీట్లో కూర్చొన్న మరో వ్యక్తి నవ్వుతూ కనిపించాడు. ఈ వ్యవహారం మొత్తం రికార్డయింది. వీడియో రికార్డు అవుతుందని తెలిసినా కూడా వారు అలాగే ప్రవర్తించడం గమనార్హం. "అతడు మద్యం తాగి ఉన్నాడు. మేం మా కుటుంబంతో కలిసి వెళ్తున్నాం. మా కారులో ఉన్న మహిళపట్ల అతడు అసభ్యంగా ప్రవర్తించాడు" అని వీడియో తీసిన వ్యక్తి ఆగ్రహం వ్యక్తంచేశాడు. అయితే ఈ ఘటన ఎప్పుడు జరిగిందో తెలియరాలేదు. ఇదంతా వైరల్ కావడంతో పోలీసులు వారిని అరెస్టు చేశారు. ఈ నిందితులు ద్విచక్రవాహనంపై వెళ్తున్న మహిళలతోనూ అలాగే ప్రవర్తించారు. దాంతో వారు భయాందోళనకు గురయ్యారని పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. మహిళలపై వారికి ఏమాత్రం గౌరవం లేదని, నలుగురిలో ఉన్నామన్న కనీస విజ్ఞత కూడా లేదని మండిపడ్డారు.

## ఆదోని గ్రానైట్ ఫ్యాక్టరీలో ఘోరం

### గ్రానైట్ బండ తగిలి కార్మికుడు మృతి

**కర్నూలు, ఫిబ్రవరి 2 :** కర్నూలు జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. ఆదోని డివిజన్ కపటి గ్రామ శివారులోని ఒక గ్రానైట్ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదం.. ఓ వలస కూలీ ప్రాణాన్ని బలిగొంది. గ్రానైట్ ఫ్యాక్టరీలో పనులు జరుగుతున్న సమయంలో అనుకోని రీతిలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఫ్యాక్టరీలో గ్రానైట్ రాళ్లను ప్రాసెస్ చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తూ భారీ రాతి బండ ఒక్కసారిగా ఎగిరి కార్మికుడిపై పడింది. బండరాయి బలంగా తగలడంతో ఆ కార్మికుడు తీవ్ర గాయాలపాలై ఘటనా స్థలంలోనే ప్రాణాలు వదిలాడు. మృతిచెందిన కార్మికుడిని రాజమాల్‌గా గుర్తించారు. ఆయన ఉపాధి కోసం పశ్చిమ బెంగాల్ నుంచి వచ్చిన వలస కార్మికుడని సహచర కార్మికులు తెలిపారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న ఆదోని రూరల్ పోలీసులు.. తక్షణమే ఫ్యాక్టరీకి చేరుకున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఫ్యాక్టరీలో రక్షణ చర్యలు లోపించాయా లేదా అనే కోణంలో కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి కుటుంబ సభ్యులకు ఈ సమాచారాన్ని అందించారు. ఫ్యాక్టరీలు, మైనింగ్ ప్రాంతాల్లో కనీస భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్ల ప్రాణాలు పోతున్నాయని కార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి.

### బంగ్లా చెరనుంచి బయటపడ్డ మత్స్యకారులు

**విశాఖపట్టణం, ఫిబ్రవరి 2 :** సముద్రంలో వేటకు వెళ్లి బంగ్లాదేశ్ తీర ప్రాంతంలో పొరపాటున ప్రవేశించి గత ఏడాది అక్టోబర్‌లో అరెస్ట్ కాబడి, దాదాపు నాలుగు మాసాల పాటు బంగ్లాదేశ్ జైలులో ఉన్న 9 మంది మత్స్యకారులు విడుదలయ్యారు. సోమవారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో స్థానిక ఫిషింగ్ హార్బర్ కు వీరంతా చేరుకున్నారు. ఈ మత్స్యకారులంతా విజయనగరం జిల్లాకు చెందినవారు. ఆర్డీవో ఎస్.సుధాకర్, ఫిషరీస్ జాయింట్ డైరెక్టర్ ఎస్. లక్ష్మణరావు, ఎపి మేకనైజ్డ్ బోటు అసోసియేషన్ అధ్యక్షులు మైలపల్లి లక్ష్మణరావు, చీకటి రమేష్, గరికిన రవి, తదితరులు కలిసి తీర ప్రాంతానికి చేరుకున్న మత్స్యకారులకు స్వాగతం పలికి వారందరికీ స్వీట్లు పంపిణీ చేశారు.



## అది నిజమో, కాదో రెండు రోజుల్లో తేలనుంది

### ఖమేనీ హెచ్చరికపై ట్రంప్

**యూఎస్ :** ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ హెచ్చరికలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. ఖమేనీ చెప్పింది నిజమో, కాదో రెండు రోజుల్లో తేలనుందని వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఫ్లోరిడాలోని తన నివాసం నుంచి మీడియాతో మాట్లాడారు. అమెరికా తమపై దాడికి పాల్పడితే అది పశ్చిమాసియాలో ప్రాంతీయ యుద్ధానికి దారితీస్తుందని ఖమేనీ హెచ్చరించిన సంగతి తెలిసిందే. తమపై దాడికి పాల్పడే వారికి ఇరాన్ గట్టిగా సమాధానం చెబుతుందని అన్నారు. యుద్ధనౌకలను ట్రంప్ యంత్రాంగం రంగంలోకి దించాక ఖమేనీ ఇంత సూటిగా అమెరికాను హెచ్చరించడం ఇదే ప్రథమం. ఈ నేపథ్యంలో స్పందించిన ట్రంప్.. "ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన నౌకలు అక్కడ చాలా దగ్గరగా ఉన్నాయి. రెండు రోజుల్లో ఒప్పందం కుదరొచ్చని అనుకుంటున్నా. ఒకవేళ డీల్ కుదరకపోతే.. ఖమేనీ చెప్పింది నిజమో, కాదో తెలుస్తుంది" అని ట్రంప్ హెచ్చరించారు. ఇలా ఇరుదేశాల నేతల వ్యాఖ్యలతో పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

**చైనా గుప్పిట్లో కెనడా : ట్రంప్**

చైనాతో కెనడా వాణిజ్యఒప్పందం కుదుర్చుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కెనడాకు ట్రంప్ హెచ్చరికలు చేశారు. "కెనడాను చైనా స్వాధీనం చేసుకోవాలని మేం కోరుకోవడం లేదు. వారు ఆ దేశంతో ఒప్పందం కుదుర్చుకుంటే.. ఆ స్వాధీనం జరుగుతుంది" అని ట్రంప్ వ్యాఖ్యలు చేశారు. చైనాతో వాణిజ్య ఒప్పందంపై కెనడా గానీ ముందుకువెళ్తే... ఆ దేశం నుంచి తాము దిగుమతి చేసుకునే వస్తువులపై 100 శాతం సుంకాలు విధిస్తామంటూ ఇటీవల హెచ్చరించారు.





## 9 పేజీల సూసైడ్ నోట్ రాసి

### 'రాయ్' కేసులో కీలక విషయాలు

**న్యూఢిల్లీ :** కాన్ఫిడెంట్ గ్రూప్ అధినేత సీజేరాయ్ ఆత్మహత్య వ్యవహారంలో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసులో తాజాగా తొమ్మిది పేజీల సూసైడ్ నోట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఐటీ సోదాలు జరుగుతుండగానే రాయ్ ఈ లేఖ రాసినట్టు వార్తలు వస్తున్నాయి. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ఆ తొమ్మిది పేజీల సూసైడ్ నోట్‌లో వ్యక్తిగత విషయాలు, ఆర్థిక, వ్యాపార లావాదేవీల గురించి సీజేరాయ్ వివరంగా ప్రస్తావించారు. రాయ్ ఆత్మహత్య ఘటనను విచారించేందుకు ఏర్పాటైన సిట్.. ఈ నోట్‌ను పరిశీలిస్తోంది. అందులో ఆయన తన కుటుంబానికి క్షమాపణలు చెప్పారు. వ్యక్తిగత, వృత్తిగత అంశాలపై కుటుంబానికి సవివరంగా సూచనలు చేశారు. తనకు బాకీపడిన వారి వివరాలు, తన మరణం తర్వాత వ్యాపారాన్ని నిర్వహించే వారసుల పేర్లు ప్రస్తావించారు. అలాగే తన సంస్థలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న ఉద్యోగులను తొలగించొద్దని వారసులను కోరడం గమనార్హం. ప్రస్తుతం రాయ్ భార్య, ఆయన పిల్లల వాంగ్మూలాన్ని అధికారులు రికార్డు చేస్తున్నారు. తన భార్యకు వ్యాపారాలకు సంబంధించిన పలు విషయాలు తెలుసని గతంలో ఓ యూట్యూబ్ వీడియోలో రాయ్ పేర్కొన్నారు. ఒకవైపు ఐటీ సోదాలు జరుగుతుంటే.. ఆయన తొమ్మిది పేజీల లేఖ ఎలా రాశారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## మోమోస్‌కు బానిసై.. రూ.85 లక్షల నగలు ఇచ్చేశాడు..



**ఉత్తర్‌ప్రదేశ్ :** మోమోస్‌పై ఓ బాలుడికి ఉన్న ఇష్టాన్ని అదునుగా తీసుకున్న కొందరు వ్యక్తులు ఏకంగా రూ.85 లక్షలు విలువ చేసే నగలను కాజేసిన ఘటన ఉత్తర్‌ప్రదేశ్‌లో చోటుచేసుకుంది. బాధిత కుటుంబం పోలీసులను ఆశ్రయించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. అసలేమయ్యిందంటే? ఉత్తర్‌ప్రదేశ్‌లోని దేవరియా ప్రాంతంలో ఏడో తరగతి చదువుతున్న బాలుడికి మోమోస్ అంటే ఇష్టం. ఈ విషయాన్ని గ్రహించిన స్థానిక మోమో స్టాల్‌లోని ముగ్గురు వ్యక్తులు తమకు నగలు తీసుకొస్తే ఉచితంగా మోమోస్ ఇస్తామంటూ ఆ బాలుడికి ఆశ చూపారు. ప్రతిరోజు ఒక నగను తీసుకువస్తే కావాల్సినన్ని మోమోస్‌లు ఇస్తామని వారు చెప్పడంతో బాలుడు ఎవరికీ తెలియకుండా ఇంటి నుంచి నగలు తీసుకెళ్లి వారికి ఇచ్చాడు. ఒకరోజు బాలుడి అత్త వారి ఇంటికి వచ్చి తనకు నగలు కావాలని అడగడంతో.. బీరువా తెరిచి చూశారు. అందులో నగలు లేకపోవడంతో కుటుంబసభ్యులు షాక్ అయ్యారు. నగల గురించి కుటుంబసభ్యులు ఆరా తీయగా.. తానే వాటిని తీసినట్లు బాలుడు చెప్పడంతో ఈ విషయం బయటపడింది. ఉచితంగా మోమోస్ ఇస్తామనడంతో నగలను స్టాల్‌లోని వ్యక్తులకు ఇచ్చినట్లు అతడు పేర్కొన్నాడు. అయితే అప్పటికే నిందితులు నగలతో పారిపోవడంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. పోయిన నగల విలువ రూ.85లక్షలు ఉంటుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నగలు కాజేసిన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# సిల్వర్ ఈటీఎఫ్‌ల్లో అదే సీన్.. మరో 19% పతనం




సిల్వర్ ఈటీఎఫ్‌ల పతనం కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో వెండి ధర భారీగా పతనం అయిన నేపథ్యంలో ఆ ప్రభావం వెండి ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ల మీద కూడా పడింది. శుక్రవారం 20 శాతం వరకు పతనం కాగా.. సోమవారం మరో 19 శాతం మేర పతనం అయ్యాయి. రిటైల్ ఇన్వెస్టర్లకు ఇటీవల కాసుల వర్షం కురిపించిన సిల్వర్ ఈటీఎఫ్‌లు పడిపోవడంతో మదుపర్లు ఆందోళన చెందుతున్నారు. దేశీయ మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో కిలో వెండి మార్చి కాంట్రాక్టు ధర రూ.2.27 లక్షల వద్ద కొనసాగుతోంది. గురువారం ఇది రూ.4,20,048 వద్ద జీవన కాల గరిష్ఠాన్ని నమోదు చేసింది. గరిష్ఠాలతో పోలిస్తే కిలో వెండి విలువ దాదాపు రూ.2 లక్షల మేర పతనం అయ్యింది. దీంతో సిల్వర్ ఈటీఎఫ్‌లు క్షీణించాయి. టాటా సిల్వర్ ఈటీఎఫ్ 19.15 శాతం, ఎస్‌బీఐ సిల్వర్ ఈటీఎఫ్ 14.98, ఆదిత్య బిర్లా న్ లైఫ్ ఈటీఎఫ్ 14.6 శాతం చొప్పున పతనం అయ్యాయి. గ్రో సిల్వర్ ఈటీఎఫ్ 16.17 శాతం, జెరోదా సిల్వర్ ఈటీఎఫ్ 15.41 శాతం, నిప్పాన్ ఇండియా సిల్వర్ ఈటీఎఫ్ 15.69, ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ సిల్వర్ ఈటీఎఫ్ 14.05 శాతం, కోటక్ సిల్వర్ ఈటీఎఫ్ 17.38 శాతం, హెచ్‌డీఎఫ్‌సీ సిల్వర్ ఈటీఎఫ్ 16.65 శాతం, మోతీలాల్ ఓస్వాల్ సిల్వర్ ఈటీఎఫ్ 16.02 చొప్పున పతనం అయ్యాయి. డాలర్ విలువ పెరగడం, ట్రెజరీ బాండ్లపై రాబడి పెరగడం.. అదే సమయంలో మదుపర్ల లాభాల స్వీకరణతో వెండి ధరలు క్షీణిస్తున్నాయి.




# అంతర్జాతీయ క్రికెట్ నుంచి పాక్‌ను సస్పెండ్ చేస్తారా?

**పొట్టి ప్రపంచకప్‌లో భాగంగా భారత్‌తో మ్యాచ్‌ను బహిష్కరిస్తే.. పాక్‌ను ఐసీసీ సస్పెండ్ చేసే అవకాశమున్నట్లుగా తెలుస్తోంది. షెడ్యూల్ ప్రకారం గ్రూప్ స్టేజిలో భారత్, పాక్ మ్యాచ్.. ఫిబ్రవరి 15న శ్రీలంకలోని ప్రేమదాస స్టేడియంలో జరగాల్సిఉంది. అయితే ఆదివారం పాకిస్థాన్ ప్రభుత్వం సోషల్‌మీడియాలో మ్యాచ్ విషయమై పోస్ట్ పెట్టింది. 'పాకిస్థాన్ క్రికెట్ జట్టు ఐసీసీ టీ20 వరల్డ్‌కప్ 2026లో పాల్గొనేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. కానీ భారత్‌తో జరగబోయే మ్యాచ్‌లో మాత్రం పాక్ జట్టు పాల్గొనబోదు' అని అందులో పేర్కొంది. ఈ నేపథ్యంలో.. ఐసీసీ బోర్డు సమావేశం మరో రెండు, మూడు రోజుల్లో జరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఆ మీటింగ్‌లో చర్చించి పాకిస్థాన్‌పై కఠిన చర్యలు తీసుకునే అవకాశమున్నట్లు సమాచారం. అంతర్జాతీయ క్రికెట్ నుంచి పాకిస్థాన్‌ను సస్పెండ్ చేసే అవకాశాలూ ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి.**



### ఓడిపోతారని పాక్‌కు ముందే తెలుసు..: టీఎంసీ ఎంపీ

'భారత్‌పై గెలవలేమని పాకిస్థాన్‌కు ముందే తెలుసు. అందుకే.. వారి పరువు కాపాడుకోవడానికి బహిష్కరణ డ్రామాను తెర పైకి తెచ్చారు. పాకిస్థాన్ లాంటి ఒక విఫల దేశం మనతో ఆడటానికి నిరాకరిస్తోంది' అని టీఎంసీ ఎంపీ కీర్తి ఆజాద్ ఓ వార్త సంస్థతో అన్నారు.

### మేం ఐసీసీతో పూర్తిగా ఏకీభవిస్తున్నాం: బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్

'క్రీడాస్ఫూర్తి గురించి ఐసీసీ మాట్లాడింది. మేం ఐసీసీతో పూర్తిగా ఏకీభవిస్తున్నాం. ఐసీసీతో చర్చించేంతవరకు బీసీసీఐ ఈ అంశంపై ఏమీ మాట్లాడదు' అని బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా మీడియాతో అన్నారు.

### మా ఫోకస్ అంతా వరల్డ్‌కప్ మీదే: మార్ష్

ఈ సమయంలో మా ఫోకస్ అంతా వరల్డ్ కప్‌లో విజయం సాధించడం పైనే ఉందని ఆస్ట్రేలియా కెప్టెన్ మిచ్ మార్ష్ పాకిస్థాన్‌తో మూడో టీ20 అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో అన్నారు. పాక్, బంగ్లా వివాదంపై పాకిస్థాన్ విలేకరి అడిగిన ప్రశ్నలకు అతడు సమాధానం ఇవ్వడానికి నిరాకరించాడు.

## ఆటగాళ్లుగా మేం ఏమీ చేయలేం : సల్మాన్ అలీ అఘా



టీ20 వరల్డ్ కప్ 2026లో భాగంగా షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 15న శ్రీలంకలోని ప్రేమదాస స్టేడియం వేదికగా భారత్, పాకిస్థాన్‌ల మధ్య మ్యాచ్ జరగాల్సి ఉంది. అయితే తాము ఈ మ్యాచ్‌ను బహిష్కరిస్తున్నామని పాకిస్థాన్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే అందుకు గల కారణాలను మాత్రం వెల్లడించలేదు. ఈ విషయమై పాక్ కెప్టెన్ సల్మాన్ అలీ అఘా తన స్పందనను తెలిపాడు. 'ఆ నిర్ణయం మేం తీసుకున్నది కాదు. ఈ విషయంలో మేం ఏమీ చేయలేం. మా ప్రభుత్వం, పీసీబీ ఛైర్మన్ ఆదేశాలిచ్చారు. వాటిని మేం పాటించాల్సిందే. వారు చెబితేనే మేం వెళ్లగలం' అని సల్మాన్ అలీ అఘా.. ఆస్ట్రేలియాతో మూడో టీ20 మ్యాచ్ అనంతరం జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో అన్నాడు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు.. ఇప్పటివరకైతే భారత్‌తో మ్యాచ్ బహిష్కరణ విషయాన్ని అధికారికంగా ఐసీసీకి తెలపలేదు. సోమవారం ఐసీసీ సమావేశమయ్యే అవకాశముంది. పాక్‌పై చర్యలు తీసుకునే ఛాన్స్ ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒకవేళ పాక్ తన నిర్ణయాన్ని మార్చుకోకుంటే.. భవిష్యత్తులో పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో పాల్గొనే విషయంలో విదేశీ ఆటగాళ్లు ఇతర బోర్డుల నుంచి నిరభ్యంతర పత్రాలు పొందడంలో ఇబ్బందులు ఎదురు కావొచ్చు. ఐసీసీ టోర్నమెంట్లను నిర్వహించే హక్కులను సైతం పాక్ కోల్పోయే ప్రమాదముంది. ఏటా ఐసీసీ నుంచి అందే రెవెన్యూ వాటాలు ఆగిపోయే అవకాశమూ ఉంది. పాక్ తమతో మ్యాచ్‌ను బహిష్కరించినా.. భారత్ మాత్రం షెడ్యూల్ ప్రకారం శ్రీలంక చేరుకుని ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొనున్నట్లు తెలుస్తోంది. ఈ విషయమై బీసీసీఐ అయితే ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు.



## మరింతగా దిగివస్తున్న బంగారం ధరలు

- 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,51,530కి చేరిక
- 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,38,900
- రూ.3 లక్షలకు చేరుకున్న కిలో వెండి ధర

**హైదరాబాద్, ఫిబ్రవరి 2 :** బంగారం, వెండి ధరలు పెట్టుబడిదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇటీవలి కాలంలో భారీగా పెరిగిన వెండి, బంగారం ధరలు గత నాలుగైదు రోజులుగా అంతే స్థాయిలో పతనమవుతున్నాయి. ఆల్ టైమ్ గరిష్టానికి చేరుకున్న బంగారం, వెండి ధరల్లో భారీగా లాభాల స్వీకరణ జరుగుతుండడమే దీనికి కారణంగా కనిపిస్తోంది. కొనుగోలుదారులకు ఆనందాన్ని కలిగించకున్నా కొంతమేర దిగివస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి సోమవారం ఉదయం 9:30 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,51,530కి చేరింది. నిన్నటి ధరతో పోల్చుకుంటే ఏకంగా 9,050 రూపాయలు తగ్గింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,38,900కి చేరింది. నిన్నటి ధరతో పోల్చుకుంటే 8,300 రూపాయలు తగ్గింది. ఇక, దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రేటు రూ.1,51,680కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ.1,39,050కి చేరుకుంది.మరోవైపు ఇటీవల భారీగా పెరిగిన వెండి కూడా వేగంగా పతనమవుతోంది. ఐదు రోజుల క్రితం రూ.4.25 లక్షలకు చేరిన కిలో వెండి కొద్ది రోజుల్లోనే తిరిగి రూ.3 లక్షలకు చేరుకుంది. నిన్నటి ధరతో పోల్చుకుంటే కిలోకు రూ.50 వేల మేర తగ్గింది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర ప్రస్తుతం రూ.3 లక్షలుగా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో కూడా కిలో వెండి ధర రూ.3 లక్షలుగా ఉంది.



## భారీ లాభాలతో స్టాక్ మార్కెట్ సూచీలు

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాలతో ముగిశాయి. బడ్జెట్‌లో పన్నుపోటుతో నిన్నటి స్పెషల్‌లో భారీ నష్టాలు మూటగట్టుకున్న సూచీలు.. బడ్జెట్‌లోని ఇతర అంశాలపై మదుపర్లు దృష్టి సారించడంతో నేడు దూసుకెళ్లాయి. ముఖ్యంగా రిలయన్స్ ఇండస్ట్రీస్, అదానీ పోర్ట్స్ షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. ఉదయం నష్టాల్లో ప్రారంభమై ఓ మోస్తరు శ్రేణి లాభాల్లో కదలాడిన సూచీలు.. ఆఖర్లో కొనుగోళ్ల మద్దతుతో రాణించాయి. దీంతో మదుపర్ల సంపద ఒక్కరోజులోనే దాదాపు రూ.5 లక్షల కోట్లు పెరిగి రూ.455 లక్షల కోట్లకు చేరింది. నిఫ్టీ మళ్లీ 25వేల మార్కును అందుకుంది. సెన్సెక్స్ ఉదయం 80,555.68 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,722.94) నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 81,732.25 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 943.52 పాయింట్ల లాభంతో 81,666.46 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 252.95 పాయింట్ల లాభంతో 25,088.40 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 91.50గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో పవర్ గ్రిడ్ కార్పొరేషన్, అదానీ పోర్ట్స్, బీఈఎల్, రిలయన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా ప్రధానంగా లాభపడ్డాయి. యాక్సిస్ బ్యాంక్, ఇన్ఫోసిస్, టీసీఎస్, ట్రెంట్, టైటాన్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 66 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం 4,680 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.



## టీ20 ప్రపంచ కప్.. సౌతాఫ్రికాతో భారత్ వార్మప్ మ్యాచ్

టీ20 ప్రపంచ కప్ 2026 టోర్నమెంట్ ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభంకానుంది. అంతకంటే ముందు 16 వార్మప్ మ్యాచ్‌లు ఉంటాయని ప్రకటించిన ఐసీసీ ఆ వివరాలను వెల్లడించింది. సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని టీమ్‌ఇండియా ఫిబ్రవరి 4న సౌతాఫ్రికాతో తలపడనుంది. ఫిబ్రవరి 2న యూఎస్ఏతో ఇండియా 'ఏ' ఆడనుంది. ఈ రెండు మ్యాచ్‌లు ముంబయిలోని డీవై పాటిల్ స్టేడియంలో జరగనున్నాయి. ఈ నెల 6న నమీబియా, ఇండియా'ఏ' మ్యాచ్ బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో జరగనుంది. భారత్, సౌతాఫ్రికా మ్యాచ్ స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్‌లో ప్రత్యక్షం ప్రసారం ఉంటుంది.

**వార్మప్ మ్యాచ్‌లకు ఇండియా 'ఏ' జట్టు:** ఆయుష్ బదోని (కెప్టెన్), నమన్ ధీర్, అశుతోష్ శర్మ, ప్రియాంశ్ ఆర్య, నారాయణన్ జగదీశన్ (వికెట్‌కీపర్), తిలక్ వర్మ, రియాన్ పరాగ్, మానవ్ సుతార్, అశోక్ శర్మ, ఉర్విల్ పటేల్ (వికెట్‌కీపర్), గుర్జప్‌నీత్ సింగ్, విప్రాజ్ నిగమ్, రవి బిష్ణోయ్, ఖలీల్ అహ్మద్, మయాంక్ యాదవ్.

## నేను మాజీ భర్తనే అన్నా..

### నా మాటలు వక్రీకరించారు: మేరీకోమ్



దిల్లీ: బాక్సింగ్ దిగ్గజం మేరీకోమ్ తన వ్యక్తిగత జీవితం కారణంగా ఇటీవల వార్తల్లో నిలిచారు. ఒక టాక్‌షోలో ఆమె తన మాజీ భర్త కరుంగ్ ఆంఖోలర్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో తాజాగా ఓ వీడియో విడుదల చేశారు. ఎంతోకాలంగా తనలో పేరుకు పోయిన ఆవేదనతోనే అలా మాట్లాడానని, ఇతరులను బాధ పెట్టాలన్నది తన ఉద్దేశం కాదని వివరణ ఇచ్చారు. "ఎన్నో ఏళ్లపాటు మా వైవాహిక బంధం సజావుగానే సాగింది. కానీ, నా భర్త నన్ను మోసగించడం వల్లే అది చెడిపోయింది. 2025లో మాకు విడాకులు అయిన తర్వాత నాకు వ్యతిరేకంగా కొన్ని వ్యాఖ్యలు నెట్టింట్లో చక్కర్లు కొట్టాయి. అప్పుడు కూడా నేను సంయమనం పాటించాను. ఇటీవల ఒక టాక్‌షోలో నేను మాట్లాడిన మాటలతో ఎవరైనా ఇబ్బందిపడి ఉంటే క్షమించండి. మరీ ముఖ్యంగా పురుష సమాజం. నా వ్యక్తిగత జీవితంలో నేను అనుభవించిన బాధ నుంచి వచ్చిన మాటలు అవి. ఆ మాటలను వక్రీకరించారు. నేను ఏ ఆటకు వ్యతిరేకం కాదు. నేను క్రీడాకారులను గౌరవిస్తాను" అని సోషల్ మీడియాలో షేర్ చేసిన వీడియోలో మాట్లాడారు. కరుంగ్ ఆంఖోలర్.. ఒక ఫుట్‌బాల్ ప్లేయర్. మేరీకోమ్ కోసం తన కెరీర్‌ను వదులుకున్నానని ఆయన గతంలో వెల్లడించారు. అయితే దిల్లీలో తామిద్దరం కలుసుకున్నప్పటికే కరుంగ్ తన కెరీర్‌ను వదిలేశారని మేరీకోమ్ పేర్కొన్నారు. మణిపుర్‌కు చెందిన ఈ స్టార్ బాక్సర్ దేశం తరఫున ఎన్నో మరపురాని విజయాలు సాధించారు. 2012లో ఒలింపిక్స్ కాంస్య పతక విజేతగా నిలిచారు. మహిళా బాక్సర్లలో మరెవరికీ సాధ్యం కాని రీతిలో ఆరుసార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచారు. 2016 నుంచి 2022 మధ్య రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించారు.

## పొట్టి ప్రపంచకప్ తుది జట్టులో సంజూ స్థానం గల్లంతైనట్లేనా?



10, 6, 0, 24, 6.. ఇవీ న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌లో సంజు శాంసన్ స్కోర్లు. అయిదు మ్యాచ్‌ల్లో కలిపి 9.20 సగటుతో కేవలం 46 పరుగులే సాధించాడు. బ్యాటింగ్ ఆర్డర్లో అందరికంటే దిగువన వచ్చే రింకు సింగ్ సైతం అతడి కంటే ఎక్కువ పరుగులే కొట్టాడు. కానీ ఓపెనర్ అయిన సంజు మాత్రం ఘోరమైన ప్రదర్శన చేశాడు. దీంతో ప్రపంచకప్‌లో తుది జట్టుకు అతను దూరమైనట్లే కనిపిస్తోంది. డిసెంబరులో దక్షిణాఫ్రికాతో టీ20 సిరీస్‌లో సంజును పక్కన పెట్టి వరుసగా శుభ్‌మన్ గిల్‌ను ఓపెనర్‌గా ఆడించారు. కానీ గిల్ కూడా నిలకడగా ఆడకపోవడంతో తర్వాత వేటు పడింది. సంజుని టీ20 ప్రపంచకప్ కోసం ఓపెనర్‌గా ఎంపిక చేశారు. దాని కంటే ముందు న్యూజిలాండ్‌తో సిరీస్‌లోనూ ఓపెనర్‌గా ఆడించారు. ఇక్కడ సత్తా చాటి ప్రపంచకప్ ముంగిట జట్టుకు భరోసానివ్వాల్సిన అతడు.. తన కెరీర్‌నే ప్రమాదంలోకి నెట్టుకున్నాడు.

### ఇషాన్ సరైన సమయంలో..

ఓ వైపు సంజు పేలవ ప్రదర్శన చేసిన సమయంలోనే మరో వికెట్ కీపర్ బ్యాటర్ అయిన ఇషాన్ కిషన్ కివీస్‌తో సిరీస్‌లో అదరగొట్టాడు. అతడు 4 మ్యాచుల్లో 53.75 సగటుతో 215 పరుగులు సాధించాడు. నెల ముందు వరకు భారత జట్టులో ఇషాన్‌కు చోటు దక్కుతుందన్న అంచనాలే లేవు. రెండేళ్లకు పైగా భారత జట్టుకు దూరంగా ఉన్న అతడు.. ముస్తాక్ అలీ టీ20 ట్రోఫీలో సత్తా చాటి అనూహ్యంగా జట్టులోకి వచ్చాడు. గిల్ వైఫల్యం కలిసొచ్చి కివీస్‌తో సిరీస్‌కే కాక ప్రపంచకప్‌నకూ అవకాశం అందుకున్నాడు. అయినా అతడికి తుది జట్టులో చోటు సందేహంగానే కనిపించింది. శస్త్రచికిత్స కారణంగా తిలక్ వర్మ అనుకోకుండా కివీస్‌తో సిరీస్‌కు దూరం కావడంతో ఇషాన్‌కు తుది జట్టులో ఆడే అవకాశం వచ్చింది. దీన్ని అందిపుచ్చుకున్నాడు. రెండో మ్యాచ్‌లో మెరుపు ఇన్నింగ్స్ (32 బంతుల్లో 76) ఆడి.. చివరి టీ20లో ఏకంగా సెంచరీ (43 బంతుల్లో 103) బాదాడు. దీంతో పొట్టి ప్రపంచకప్‌లో తప్పించే సాహసం ఎవరూ చేయలేరు!

### ఫామే కీలకం కాబట్టి..

మరో వైపు తిలక్ వర్మ ఈ మెగా టోర్నీకి అందుబాటులోకి వస్తున్నాడు. అతను ఫామ్‌లో ఉన్నాడు కాబట్టి తప్పించే అవకాశం లేదు. పేలవ ప్రదర్శన చేస్తున్న సంజు స్థానంలో ఇషాన్‌ను ఓపెనర్‌గా ఆడించడం ఖాయంగా కనిపిస్తోంది. 3 లేదా 4వ స్థానంలో తిలక్ ఆడే అవకాశముంది. అభిషేక్ ఎడమ చేతి వాటం బ్యాటర్ కాగా.. ఇషాన్ కూడా అదే వాటం అయితే ఎలా అనే ప్రశ్న తలెత్తవచ్చు. కానీ లెఫ్ట్ అండ్ రైట్ కాంబినేషన్ కంటే.. ఫామే కీలకం కాబట్టి ఈ ఇద్దరే ఓపెనింగ్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

రాజముద్ర
www.rajamudranews.com
ప్రతి అక్షరం - ప్రజల కోసం తెలుగు దిన పత్రిక



# కొత్త తారలతో మ్యాడ్-3



టాలీవుడ్‌లో యూత్‌ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్‌లుగా భారీ విజయాలను అందుకున్న 'మ్యాడ్', 'మ్యాడ్ 2' చిత్రాలు బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్లుగా నిలిచిన విషయం తెలిసిందే. దర్శకుడు కళ్యాణ్ శంకర్ తెరకెక్కించిన ఈ రెండు చిత్రాలు యువతను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ఫన్, ఫ్రెండ్‌షిప్, కాలేజ్ బ్యాక్‌డ్రాప్‌తో సాగిన ఈ సిరీస్‌కు ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ ఏర్పడింది. నార్నె నవీన్, రామ్ నితిన్, సంగీత్ శోభన్ హీరోలుగా నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఇప్పుడు ఈ సక్సెస్‌ఫుల్ ఫ్రాంచైజీకి కొనసాగింపుగా 'మ్యాడ్ 3' ను తెరపైకి తీసుకురావడానికి మేకర్స్ సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించిన నిర్మాతలు, ఈసారి కొత్త కాన్సెప్ట్‌తో పాటు కొత్త కాస్టింగ్‌ను కూడా పరిచయం చేయాలని భావిస్తున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. గత చిత్రాల్లో కనిపించిన హీరోల స్థానంలో ఈసారి కొత్త యువ నటులను తీసుకొస్తున్నట్లు సమాచారం. ఈ కొత్త కాస్టింగ్‌లో భాగంగా 'లిటిల్ హార్ట్స్' ఫేమ్ జేయ్ కృష్ణ, 'కోర్ట్' ఫేమ్ హర్ష్ రోషన్ పేర్లు వినిపిస్తున్నాయి. యంగ్ టాలెంట్‌ను ప్రోత్సహిస్తూ ఫ్రెష్ ఫేస్‌లతో ఈ చిత్రాన్ని రూపొందించాలన్న ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో సినిమాకు 'మ్యాడ్ జూనియర్స్' అనే టైటిల్‌ను ఫిక్స్ చేయాలనే నిర్ణయానికి వచ్చినట్లు ఫిల్మ్‌నగర్‌లో ప్రచారం జరుగుతోంది. టైటిల్ ద్వారా కూడా ఈ చిత్రం కొత్త తరం యువత కథగా ఉండబోతుందనే సంకేతాలు ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ మూవీ షూటింగ్ ఇప్పటికే ప్రారంభమైనట్లు సమాచారం. త్వరలోనే ఫస్ట్ లుక్, టీజర్ వంటి అప్డేట్స్ విడుదల చేసే అవకాశముంది. హాస్యం, ఫ్రెండ్‌షిప్, కాలేజ్ లైఫ్ ఎలిమెంట్స్‌తో ఈ చిత్రం రూపొందనుందని అంచనా వేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

# అతడి ప్రవర్తన చూసి దూరం పెట్టాను

## మాజీ ప్రియుడి గురించి మృణాల్ కామెంట్స్

కొన్ని రోజులుగా ప్రేమ, పెళ్లి అంశాల్లో వరుసగా వార్తల్లో ఉంటున్నారు నటి మృణాల్ ఠాకూర్. తాజాగా ఆమె తన మాజీ ప్రేమికుడి గురించి చెప్పి మరోసారి నెట్టింట వైరల్‌గా మారారు. అతడితో బంధం ముగిసిపోయినందుకు తానేమీ బాధ పడలేదని తెలిపారు. ఆమె నటించిన తాజా చిత్రం 'దో దీవానే శహర్ మే' ఫిబ్రవరి 20న ప్రేక్షకుల ముందుకురానుంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన మాజీ ప్రేమికుడి గురించి ప్రస్తావించారు. నాకు దూకుడు ఎక్కువని నాతో ఉండలేనని బ్రేకప్ చెప్పాడు. నేను యాక్టింగ్ చేయడం కూడా తనకు నచ్చలేదు. విడిపోవడానికి అది కూడా ఓ కారణం. బ్రేకప్ చెప్పినందుకు నేనేం బాధపడలేదు. తన మనస్తత్వం గురించి జాలి పడ్డాను. అలాంటి వాళ్లతో కొనసాగడం కూడా కష్టమే. అందుకే విడిపోయాం. అలాంటివాళ్లతో ఉంటే భవిష్యత్తులో పిల్లలు కూడా అదే భావనలతో పెరుగుతారు. అది నాకు ఇష్టం లేదని మృణాల్ తెలిపారు.కొన్ని నెలలుగా మృణాల్ డేటింగ్ వార్తలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. నటుడు ధనుష్ తో ఆమె రిలేషన్‌లో ఉన్నట్లు ప్రచారం జరిగింది. ధనుష్ తనకు మంచి స్నేహితుడంటూ ఆ ప్రచారాన్ని మృణాల్ ఖండించారు. తర్వాత టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ తో ఆమె డేటింగ్‌లో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. వీటిపై స్పందిస్తూ.. 'ఇలాంటి రూమర్స్ వినడానికి కూడా హాస్యాస్పదంగా ఉంటాయి. వాళ్లు వార్తలు సృష్టిస్తుంటారు. వాటిని చూసి నేను నవ్వుకుంటాను. ఫ్రీ పీఆర్ స్టంట్స్ ఇవి' అంటూ వాటికి చెక్ పెట్టారు.

# పౌరాణిక పాత్రల్లో ఒదిగిపోవాలి

## పాత్రల్లో పరకాయ ప్రవేశం చేయాల్సిందే

## రామాయణ మూవీపై అరుణ్ గోవిల్




బాలీవుడ్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతోన్న చిత్రం 'రామాయణ' సినిమాలోని పాత్రల గురించి నటుడు అరుణ్ గోవిల్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇలాంటి చిత్రాల్లో నటీనటుల లుక్స్‌పై ప్రేక్షకులు ఎక్కువగా ఫోకస్ చేస్తారని తెలిపారు. వారిని జీవితమంతా అదే పాత్రలో గుర్తుంచుకుంటారని అన్నారు. రామానంద్ సాగర్ తెరకెక్కించిన 'రామాయణ్'లో అరుణ్ రాముడిగా కనిపించారు. అప్పటి నుంచి రాముడి పాత్ర అనగానే ఆయనే గుర్తుండిపోయేలా అందులో కనిపించి ఆకట్టుకున్నారు. నితేశ్ తివారీ దర్శకత్వంలో రానున్న 'రామాయణ'లో అరుణ్ గోవిల్ దశరథుడి పాత్రలో కనిపించనున్నారు. దీని గురించి మాట్లాడుతూ.. 'ఏదైనా సినిమా వస్తుందంటే దానిని పోల్చడానికి ప్రేక్షకులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు. మనం దేవుడి పాత్ర పోషించేటప్పుడు చూడగానే అలానే కనిపించాలని. లుక్స్ చాలా ముఖ్యం. ఆడియన్స్ తెరపై మనల్ని చూడరు.. మన పాత్రలో ఉన్న దేవుడిని చూస్తారు. బహుశా దేవుడు నిజంగా ఇలానే ఉండటాడేమో అనుకోవాలి. అంతలా మనం ప్రభావితం చేయాలని చెప్పారు. ఇక ఈ చిత్రాన్ని 'ఆదిపురుష్'తో పోల్చవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతి చిత్రం దేనికదే ప్రత్యేకమన్నారు. రణ్‌బీర్ కపూర్ రాముడిగా రానున్న ఈ సినిమాలో సీతగా సాయిపల్లవి కనిపించనున్నారు. రెండు భాగాలుగా రానున్న ఈ చిత్రాన్ని సుమారు రూ.4,000 కోట్లతో రూపొందించనున్నారు. ప్రపంచమంతా ఈ ఇతిహాసాన్ని చూడాలన్న లక్ష్యంతోనే దీన్ని భారీస్థాయిలో రూపొందిస్తున్నట్లు నిర్మాత తెలిపారు. ఇందులో రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. మొదటి పార్ట్ ఈ ఏడాది దీపావళికి, రెండోది 2027 దీపావళికి విడుదల కానున్నాయి.

# జైలర్-2లో షారూఖ్ ఖాన్



తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ కాంపౌండ్ నుంచి రాబోతున్న మోస్ట్ అవెయిటెడ్ క్రేజీ సీక్వెల్ జైలర్ 2. తలైవా టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ఈ చిత్రానికి కోలీవుడ్ డైరెక్టర్ నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. సీక్వెల్‌లో శివరాజ్‌కుమార్, మోహన్ లాల్ పాత్రలు రిపీట్ కానున్నాయని ఇప్పటికే వార్తలు వచ్చాయి. మరోవైపు తాజాగా బాలీవుడ్ బాద్ షా షారుక్ ఖాన్ ఇందులో కీలక పాత్రలో నటిస్తున్నాడని అప్‌డేట్ కూడా వచ్చింది. కాగా దీనిపై అఫీషియల్ న్యూస్ అభిమానుల్లో జోష్ నింపుతోంది. జైలర్ 2 నెక్ట్స్ షెడ్యూల్ ముంబైలో జరుగనుంది. తాజా సమాచారం ప్రకారం వచ్చే వారం షురూ కానున్న ఈ షెడ్యూల్‌లో షారుక్ ఖాన్ జాయిన్ అవ్వబోతున్నాడు. ఈ షెడ్యూల్‌లో షారుక్‌ఖాన్‌పై వచ్చే కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నట్టు ఇన్‌సైడ్ టాక్. మొత్తానికి నెల్సన్ దిలీప్ కుమార్ షారుక్ ఖాన్‌ను ఎలాంటి స్పెషల్ రోల్‌లో చూపించబోతున్నాడు.. తలైవా, షారుక్ ఖాన్ కాంబోలో సీన్లుంటాయా..? అన్నది తెలియాల్సి ఉంది. సిల్వర్ స్క్రీన్‌పై ఇద్దరు స్టార్ యాక్టర్లను చూసేందుకు ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్నారు మూవీ లవర్స్, అభిమానులు. జైలర్ 2ను 2026 జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నామని ఇప్పటికే రజినీకాంత్ క్లారిటీ కూడా ఇచ్చాడని తెలిసిందే. సీక్వెల్‌లో బాలీవుడ్ భామ విద్యాబాలన్‌తోపాటు కోలీవుడ యాక్టర్ సంతానం కీలక పాత్రల్లో నటిస్తున్నారని తెలుస్తుండగా.. మరి రాబోయే రోజుల్లో ఈ స్టార్ యాక్టర్లపై అఫీషియల్ అప్‌డేట్ ఏమైనా ఇస్తారేమో చూడాలి. జైలర్ ఫస్ట్ పార్టులో రమ్యకృష్ణ, వినాయకన్, వసంత్ రవి, మోహన్ లాల్, శివరాజ్ కుమార్, తమన్నా కీలక పాత్రల్లో నటించారని తెలిసిందే. సీక్వెల్‌లో ఎవరెవరుండబోతున్నారన్నదానిపై మేకర్స్ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.



# రోషన్-శైలేష్ కొలను మూవీలో ప్రీతి ముకుందన్?

స్టార్ హీరో శ్రీకాంత్ తనయుడు రోషన్ మేక గురించి స్పెషల్‌గా చెప్పాల్సిన పనిలేదు. రీసెంట్‌గా 'ఛాంపియన్' మూవీతో మంచి హిట్ తన ఖాతాలో వేసుకున్న ఈ యంగ్ హీరోకు ప్రస్తుతం వరుస అవకాశాలు తలుపు తడుతున్నాయి. ఇందులో భాగంగా ఆయన హిట్ డైరెక్టర్ శైలేష్ కొలను దర్శకత్వంలో లవ్ ఎంటర్‌టైనర్ మూవీ చేయనున్నాడు. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ పై సూర్య దేవర నాగవంశీ నిర్మిస్తుండగా.. అబ్దుల్ వాహాబ్ సంగీతం అందిస్తున్నాడు. మార్చి నుంచి షూటింగ్ స్టార్ట్ కానున్న ఈ సినిమాలో హీరోయిన్‌గా ఓ క్రేజీ బ్యూటీ ఫిక్స్ అయినట్లు సమాచారం. కన్నప్ప మూవీతో మంచి క్రేజ్ తెచ్చుకున్న ప్రీతి ముకుందన్ ఈ సినిమాలో హీరోయిన్‌గా ఫిక్స్ అయినట్లు సమాచారం. మరి దీనిపై త్వరలో అఫీషియల్ అనౌన్స్ కూడా రాబోతున్నట్లు సమాచారం.

# ఓటీటీలో ట్రెండ్ అవుతున్న శంబాలా



ఆది సాయికుమార్ నటించిన మిస్టిల్ థ్రిల్లర్ మూవీ 'శంబాల'. గతేడాది చివర్లో విడుదలైన ఈ సినిమా జనవరి 22న ఆహా వేదికగా ఓటీటీలోకి అందుబాటులోకి వచ్చింది. తాజాగా ఈ చిత్రం ఓటీటీలో రికార్డు సృష్టించింది. 10 రోజుల్లో 100 మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్ దాటి అత్యధికంగా వీక్షించిన చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ.. ప్రేక్షకులకు చిత్రబృందం కృతజ్ఞతలు తెలిపింది. యుగంధర్ ముని దర్శకత్వం వహించిన ఈ సినిమాలో అర్చన అయ్యర్ హీరోయిన్. కథేంటంటే..: 1980వ దశకం నేపథ్యంలో సాగే కథ ఇది. వెయ్యేళ్ల చరిత్ర ఉన్న ఓ ఊరు శంబాల. అక్కడ ఆకాశం నుంచి ఓ ఉల్క పడుతుంది. అప్పటినుంచి ఊరిలో అనూహ్యమైన సంఘటనలు జరగడం మొదలవుతాయి. ఉన్నట్టుండి ఎవరో ఒకరు విచిత్రంగా ప్రవర్తిస్తూ హత్యలు చేస్తారు, ఆత్మహత్యలకు పాల్పడతారు. దాంతో బండ భూతం ఆవహించిందంటూ ఊరి జనం భయంతో వణికిపోతుంటారు. మూఢ నమ్మకాలు రాజ్యమేలుతాయి. ఆ రహస్యాలను ఛేదించేందుకు ప్రభుత్వం విక్రమ్ (ఆది సాయి కుమార్) అనే యువ శాస్త్రవేత్తని ఆ గ్రామానికి పంపిస్తుంది. సైన్స్‌నే నమ్ముకుని విధులు నిర్వర్తించే విక్రమ్ ఆ ఊళ్లో జరుగుతున్న సంఘటనల వెనక రహస్యాల్ని ఛేదించాడా? ఆ ఊరిలో కనిపించిన దేవి (అర్చన అయ్యర్) ఎవరు? విక్రమ్ నమ్ముకున్న సైన్స్‌కీ, ఊరి చరిత్ర వెనకున్న శాస్త్రానికి మధ్య సంఘర్షణ ఎలా సాగిందన్నది మిగతా కథ.

# మూవీగా మిర్జాపూర్ వెబ్ సీరిస్



యాక్షన్ క్రైం థ్రిల్లర్‌గా ప్రేక్షకుల ముందుకొచ్చి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచిన ఫ్రాంచైజీ సిరీస్ మీర్జాపూర్. ఈ సిరీస్‌లో ఇప్పటికే మూడు సీజన్లు సందడి చేశాయి. పవర్ ఫుల్ క్యారెక్టర్లతో సాగే మూడు సీజన్లకు ప్రేక్షకుల వద్ద నుంచి అదిరిపోయే స్పందన వచ్చింది. కాగా ఈ యూనివర్స్‌ను మరింత ఎక్కువ మంది ప్రేక్షకులకు అందించేందుకు మేకర్స్ సరికొత్త ప్లాన్‌తో వస్తున్నారు. మీర్జాపూర్ ఇక ఫీచర్ ఫిల్మ్‌గా రానుంది. ఈ సినిమా కథను థియేటర్లలో అద్భుతమైన థియాట్రికల్ ఎక్స్‌పీరియన్స్ అందించేలా డిజైన్ చేశారని ఇన్‌సైడ్ టాక్. మీర్జాపూర్ ది ఫిల్మ్ అధికారికంగా షూటింగ్ పూర్తి చేసుకుంది. ప్రొడక్షన్ పనులు పూర్తి చేసుకున్న ఈ మూవీ పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉందని తెలియజేశారు. క్రైం సాగాను బిగ్ స్క్రీన్‌పై ఎలా చూపించబోతున్నారని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు మూవీ లవర్స్. ఈ చిత్రంలో పాపులర్ యాక్టర్లు పంకజ్ త్రిపాఠి, అలీ ఫజల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. గుర్మీత్ సింగ్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రానికి పునీత్ కృష్ణ కథనందిస్తున్నారు. ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రితేశ్ సిధ్వానీ, ఫర్హాన్ అక్తర్ నిర్మిస్తున్నారు. విడుదలకు సంబంధించిన వివరాలపై త్వరలోనే క్లారిటీ ఇవ్వనున్నారు మేకర్స్. గుర్మీత్‌సింగ్, ఆనంద్ అయ్యర్ సంయుక్తంగా దర్శకత్వం వహించిన మీర్జాపూర్ వెబ్ సిరీస్‌లో పంకజ్ త్రిపాఠి, శ్వేతా త్రిపాఠి, అలీ ఫజల్, హర్షిత గౌర్, విజయవర్మ తదితరులు నటించారు.

Printed, Published and Owned by **RAVU RAJITHA**, Printed at **KAKATHIYA PRINTERS**, LN Colony, Uppal IDA, Uppal. **Editor: RAVU NAGI REDDY**. **RAJAMUDRA PUBLICATIONS**, Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, **RNI NO : TELTEL/2024/86684**, Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com